వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 17 ఆగష్టు 2025





## జవాబుదారితనంగా పనిచేయాలి

రాయచోటి పట్టణం, ఆగస్ట్ 16 ప్రభాతవార్త



ప్రజలు ఇచ్చే ప్రతి అర్జీ కి అధికారులు, నాయకులు జవాబుదారితనంగా పనిచేయాలి ప్రజాదర్బార్ కార్యక్రమంలో అధికారులకు ఆదేశాలు ఇచ్చిన మంత్రి మండిపల్లి శనివారం రోజు రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి తన క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి విద్యుత్ మరియు రెవెన్యూ అధికారులకు ప్రజలకు సకాలంలో నాణ్యమైన విద్యుత్తును అందించి, రెవిన్యూ సమస్యలను తొందరగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొంతమంది అధికారులు, నేతలు మరియు ప్రజలు మంత్రికి పుష్పగుచ్ఛంతో సత్కరించి సన్మానించారు.

### స్వామి ఆశీస్సులతో
## ప్రజలు సుఖశాంతులతో జీవించాలి



రామాపురం ఆగస్టు 16 ప్రభాతవార్త

అభయాంజనేయ స్వామి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో సంతోషంగా జీవించాలని రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పూజలు నిర్వహించారు శ్రావణమాసం నాలుగవ శనివారం పురస్కరించుకొని మండలంలోని చిట్లూరు పంచాయతీలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ అర్చకులు గ్రామ నాయకులతో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభయాంజనేయ స్వామి దయవల్ల నియోజకవర్గం లో ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండి అన్నదాత కుటుంబాలు సంతోషంగా ఉండాలని ఆ దేవుని దీవెనలు ఉండాలని ప్రార్థించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కుప్పం నియోజకవర్గం పరిశీలకుడు గాజుల ఖాదర్ బాషా గాలివీడు సురేందర్ రెడ్డి చెన్నకేశవరెడ్డి దేవదర్శన్ రెడ్డి ఎంఎల్ వెంకట్రామిరెడ్డి రామకృష్ణ గౌడ్ వాటి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# హరి హోమ్ హర హర....

### గండి క్షేత్రంలో పోటెత్తిన భక్తులు

వేంపల్లె ఆగష్టు 16 ప్రభాత వార్త

శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని గండిక్షేత్రంలో భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు. 4 వ శ్రావణ మాస శనివారం కావడంతో భక్తులు తెల్లవారుజామున నుంచే గండిక్షేత్రం కు చేరుకున్నారు. జిల్లా నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు కాలినడకన గండిక్షేత్రం కు చేరుకుని ఆంజనేయ స్వామి ని దర్శించుకున్నారు. ఇక్కడ ప్రవహిస్తున్న పాపాగ్ని నదిలో స్నానాలు చేసి ఆంజనేయ స్వామి ని దర్శించుకుంటే సకల పాపాలు తొలిగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ శ్రావణమాస ఉత్సవాలలో రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు తదితర రాష్ట్రాల నుంచి దాదాపు 10 లక్షల మంది భక్తులు ఆంజనేయ స్వామి ని దర్శించుకుంటారు. గండిక్షేత్రం లో స్వయానా శ్రీ రామ చంద్రుడే ఆంజనేయ స్వామి విగ్రహాన్ని తన బాణం తో మొలవడంతో , ఇక్కడ ఆంజనేయ స్వామి సజీవంగా ఉన్నారు. ఆనాటి నుంచి కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం లా ఆంజనేయ స్వామి విరాజిల్లుతున్నాడు. గండిక్షేత్రం కు చేరుకున్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ





పాలకమండలి చైర్మన్ కావలి కృష్ణ తేజ , ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య ఉత్సవ కమిటీ సభ్యులు కల్లూరు వెంకటస్వామి, సభ్యులు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి , ఉప ప్రధాన అర్చకులు రాజా స్వామి ఆధ్వర్యంలో భక్తులకు ఆంజనేయ స్వామి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. గండి క్షేత్రానికి వచ్చిన వేలాది మంది భక్తులకు దేవస్థానం తరపున నిత్యాన్నదాన పథకం ద్వారా అన్న ప్రసాద వితరణ చేసినట్లు ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య తెలిపారు.

### మంత్రిగారూ..
## తంబళ్లపల్లె ఆసుపత్రి ప్రక్షాళన చేయండి.

తంబళ్లపల్లె ఆగస్టు 16 ప్రభాతవార్త ః



తంబళ్లపల్లె మండల కేంద్రం లోని సామాజిక ఆరోగ్య కేంద్రం సమస్యలు పరిష్కరించి ప్రక్షాళన చేయాలని తంబళ్లపల్లె మండల బిజెపి నాయకులు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌ను కోరారు. శనివారం బిజెపి మండల అధ్యక్షుడు దండువారిపల్లి రమణ, మాజీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, మగ్గాలు లక్ష్మయ్య కార్యకర్త ల బృందం హార్సిలీ హిల్స్ లో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ని కలిసి తంబళ్లపల్లె సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఏడు మందికి ముగ్గురే డాక్టర్లు ఉండి సకాలంలో వైద్య సేవలు అందకపోవడం,పోస్టుమార్టం నిర్వహణ లేక మదనపల్లి కు వెళ్లాల్సి వస్తోందని, కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన భవనం నిరుపయోగంగా ఉందని వెంటనే ప్రారంభించి నిరుపేద రోగులకు ఆధునిక వైద్య సౌకర్యాలతో పాటు మహిళలు, పిల్లల కు మెరుగైన వైద్య సేవలకు సహకరించాలని వినతిపత్రం ఇచ్చారు. ఇందుకు మంత్రి వెంటనే స్పందించి తంబళ్లపల్లెకు నాకు ఎనలేని అనుబంధం ఉందని మండల నాయకులను పేరుపేరునా పిలిచి క్షేమ సమాచారం అడిగి తెలుసుకుని మండలంలోని సమస్యలపై ఆరా తీశారు. తంబళ్లపల్లె ప్రభుత్వాసుపత్రి సమస్యల పరిష్కారానికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

## 19న రాజంపేటకు జగన్ రాక

(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)



రాజంపేట మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 19వ తేదీన రానున్నారు. రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి సోదరుడు హాకీపాటి అనిల్ కుమార్ రెడ్డి కుమారుడు వివాహ రిసెప్షన్ లో పాల్గొనేందుకు రాజంపేట మండలంలోని ఆకేపాడు గ్రామానికి జగన్ వస్తున్నట్లు జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి పి విశ్వనాథరెడ్డి తెలిపారు. ఆకేపాడు గ్రామంలోని అమర్నాథ్ రెడ్డి ఇంటి సమీపంలోనే జగన్ రాక సందర్భంగా హెలిపాడ్ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.

# శ్రీకృష్ణ కటాక్షంతో గ్రామ సీమలు సుభిక్షం

### రాజంపేట,నందలూరులో వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు... టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్ రాజు



రాంనగర్ వేణుగోపాలస్వామి ఆలయంలో శ్రీకృష్ణ కళ్యాణం



ఎంజిపురంలో శ్రీకృష్ణుని ఆలయంలో జగన్ మోహన్ రాజు

రాజంపేట, ఆగస్టు15 ప్రభాతవార్త

శ్రీకృష్ణ కటాక్షంతో గ్రామసీమాలు సుభిక్షంగా గా ఉండాలని టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్రాజు అన్నారు. శనివారం రాజంపేట మండలం గోపాలపురంలో ఆలయ కమిటీ నిర్వాహకులు కొండూరు శరత్ కుమార్ రాజు ఆహ్వానంతో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్నారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని స్వామి కరుణా కటాక్షాలు ఉండాలని ఆకాంక్షించినట్లు చమర్తి పేర్కొన్నారు శ్రీకృష్ణుని లాగా ప్రతి ఒక్కరూ మధ్య ఉన్న మనుషులకు అండగా నిలిచి సాయం చేసే గుణాన్ని ఏర్పరచుకోవాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, శరత్ కుమార్ రాజు, విశ్వనాథ రాజు, నందలూరు టిడిపి మండల అధ్యక్షుడు జంగం శెట్టి సుబ్బయ్య. వీరబల్లి టిడిపి అధ్యక్షుడు భాను గోపాల్ రాజు, క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్, శ్రీధర్ సుబ్బరాయుడు, కమ్మ సంఘం అధ్యక్షుడు శివ నారాయణ చౌదరి, తెలుగుదేశం పార్టీ నాయకులు గంప శివ, సుబ్రహ్మణ్యం నాయుడు, బిజెపి నాయకులు మహేశ్వర రాజు, కొండ శీను, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షుడు పోలి శివకుమార్, తెలుగు యువత అధికార ప్రతినిధి పాండురాజు, నందకుమార్ నాయుడు, చలపతి, సాయి, పలువురు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు ప్రజలు పాల్గొన్నారు.

### రామ్ నగర్ లో వైభవంగా వేణుగోపాల స్వామి కల్యాణం

రాజంపేట పట్టణ శివారుల్లోని వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీ కృష్ణాష్టమిని పురస్కరించుకొని శనివారం రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవం ఆద్యంతం కన్నుల పండువగా సాగింది. తొలుత కల్యాణ ఉత్సవ మూర్తులను పట్టు వస్త్రాలతో, ప్రత్యేక పుష్పాలతో శోభాయమానంగా అలంకరించి ప్రత్యేకంగా తయారు చేసిన వేదికపై కొలువు దీర్చారు. అనంతరం ఆలయ పురోహితులు రాజేంద్రన్ నాగేశ్వర స్వామి నేతృత్వంలో స్వామి వారి కల్యాణ క్రతువును వేదమంత్రోత్సరణతో కమనీయంగా జరిపించారు. స్వామివారి కళ్యాణ మహోత్సవంలో రాజంపేట నలుమూల నుంచి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. దీంతో వేణుగోపాల స్వామి ఆలయం భక్తులతో నిండిపోయింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు భక్తులు ఆధ్యాత్మిక తన్మయత్వంలో ఉన్నారు. ఈసందర్భంగా ఆలయ పురోహితులు నాగేశ్వర స్వామి కృష్ణాష్టమి విశిష్టతను భక్తులకు తెలియ చేశారు. అలాగే భక్తులకు ఆలయ కమిటీ ప్రతినిధులు తీర్థ ప్రసాదాలు అందచేయడంతో పాటు అన్న ప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. కళ్యాణం అనంతరం కళ్యాణ ఉత్సవ మూర్తులు పురవీధుల్లో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో కూడా శ్రీ కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. స్వామి గ్రామోత్సవాన్ని నిర్వహించారు.

### వైభవంగా కృష్ణాష్టమివేడుకలు ఆకర్షించిన
## చిన్ని కృష్ణుడు వేషధారణ

రామసముద్రం ఆగస్టు 16 ప్రభాతవార్త

మండల కేంద్రంలో వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. పెద్ద కురప్పల్లె గ్రామ పంచాయతీ తిరుమలరెడ్డిపల్లె గ్రామానికి చెందిన వి. శాంతమ్మ మనువడు, అశోక్ రాజు,లక్ష్మి దంపతుల కుమారుడు అగస్త్యా రాజు చిన్ని కృష్ణుడు వేషంలో అందర్నీ మంత్రముగ్ధులను చేశాడు. చిన్ని కృష్ణుడిని పోదిగిన వేషధారణ, కృష్ణుడి చలాకీ తనం, ఆటపాటలతో, చిలిపి చేష్టలు అందరిని ఆకట్టుకున్నాడు. ఈకార్యక్రమంలో పాల్గొన్నవారికి అన్నప్రసాదాలు అందజేశారు.



## జాతికి ఆదర్శనీయం.. సర్దార్ డా. గౌతు లచ్చన్న..!

కడప, కలెక్టరేట్ ఆగస్టు 16: ప్రభాతవార్త:

అట్టడుగు వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహనీయులు, స్వాతంత్ర్య సమరయోధుడు.. సర్దార్ డా. గౌతు లచ్చన్న జాతికి ఆదర్శనీయం అని డిఆర్వో విశ్వేశ్వర నాయుడు అన్నారు. శనివారం కడప కలెక్టర్ లోని పిజిఆర్ఎస్ హాలులో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు అధ్యక్షతన సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ... సమాజంలోని పేద, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి సర్దార్ డా. గౌతు లచ్చన్న చేసిన కృషి రాష్ట్రానికే కాకుండా యావత్ భారతావనికే ఆదర్శం అని చెప్పవచ్చన్నారు. అట్టడుగు వర్గాల అభివృద్ధికి ఆయన చేసిన త్యాగం, పోరాటస్ఫూర్తిని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. రాష్ట్రానికి చెందిన ప్రఖ్యాత స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, రాజకీయ నాయకుడు అయిన సర్దార్ డా. గౌతు లచ్చన్న 1909 సంవత్సరంలో ఆగష్టు 16న శ్రీకాకుళం జిల్లా బారువ గ్రామంలో చిట్టయ్య, రాజమ్మ దంపతులకు ఎనిమిదో సంతానంగా జన్మించారన్నారు. ఆయన తన చిన్న వయస్సులోనే భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చేరి మహాత్మా గాంధీ నాయకత్వంలో ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం మరియు ఇతర ప్రధాన పోరాటాలలో పాల్గొన్నారన్నారు. బెర్హంపూర్ మరియు రాజమండ్రి జైళ్లలో కఠిన కారాగారవాసంతో సహా అనేక ఖైదులను ఆయన అనుభవించారన్నారు. దూరదృష్టి, దృఢమైన గాంధేయవాది అయిన గౌతు లచ్చన్న అంటరానితనం, సామాజిక వివక్షకు వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు సలిపారన్నారు. హరిజన సేవాసంఘాన్ని స్థాపించి, హరిజనుల కోసం రాత్రి పాఠశాలలు ప్రారంభించి, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం చురుకుగా పనిచేశారన్నారు. రైతు రక్షణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి. 1940లో పలాసలో చారిత్రాత్మక అఖిల భారత కిసాన్ సభను నిర్వహించారన్నారు. మందస తిరుగుబాటు సమయంలో అతను రైతులు, గిరిజన సంఘాలకు అండగా నిలిచి.. రైతుల హక్కులను కాపాడటానికి అజ్ఞాతంలోకి వెళ్లి తన ప్రాణాలను పణంగా పెట్టిన మహనీయులన్నారు. 1948లో మొట్టమొదటి ఆంధ్రా వెనుకబడిన తరగతుల సదస్సుకు అధ్యక్షత వహించారన్నారు. 1957లో ఓబీసీ జాబితాను హైకోర్టు కొట్టివేసినప్పుడు, దాని పునరుద్ధరణ కోసం అతను రాష్ట్రవ్యాప్తంగా జరిగిన భారీ ఆందోళనకు నాయకత్వం వహించారన్నారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య నాయకత్వంలో దీనిని పునరుద్ధరించారన్నారు. ఆయన సరళత, దేశభక్తి మరియు సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం, జీవితకాల నిబద్ధత వంటి గుణాలను.. మన సమాజం వారసత్వంగా గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 98 సంవత్సరాల వయసులో 2006 ఏప్రిల్ 19న విశాఖపట్నంలో ఆయన తుది శ్వాస విడిచారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని ప్రభుత్వ పండుగగా ప్రకటించడం గర్వించదగ్గ విషయం అన్నారు. కార్యక్రమం ప్రారంభానికి ముందుగా.. డిఆర్వో, సంబందిత సంక్షేమ శాఖల అధికారులు సర్దార్ గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించగా.. పలువురు వక్తలు లచ్చన్న జీవితంలో జరిగిన విశేషాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసి వెంకటపతి, బిసి సంక్షేమ శాఖ అధికారి అంజల, ఏపీ రెసిడెన్షియల్ స్కూల్స్ డీసీవో ఉదయశ్రీ, జిల్లా కో.ఆపరేటివ్ అధికారి వెంకట సుబయ్య, జిల్లా ఫైర్ అధికారి ధర్మారావు, విశ్రాంత బీసీ వెల్ఫర్ అధికారి వెంకట సుబ్బయ్య, పలు సంక్షేమ శాఖల అధికారులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### పాఠశాల ప్రహరీలే
# చెత్తకుప్పలకు సరిహద్దులు

### అడ్డుచెప్పని విద్యాశాఖ అధికారులు



పీలేరు ఆగస్టు 16 ప్రభాతవార్త:

ఆ ప్రాంతాలు మన పిల్లలు చదువుకునే విద్యా నిలయాలు. మన పిల్లలు ఆటలాడుకునే క్రీడా ప్రాంగణాలు. బడి, గుడి పవిత్రంగా చూడాలని విద్యాబుద్ధులు చెపుతుంటారు కదా.. ఇదే ప్రాంతాలను బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ విద్యార్థులను ముక్కులు మూసుకునే పరిస్థితి తెస్తున్నారు. అదే మన ఇల్లు అయితే వ్యర్థాలు, చెత్తచెదారం వేసుకుంటామా.. ఇతరులను ఆసలు వేయనిస్తామా...? పిల్లలు చదువుకునే ప్రాంతంలో చెత్తకుప్పలకు ఆవాసాలుగా మార్చుతున్నారు. ఈ సంఘటన పీలేరులో చోటు చేసుకుంటోంది. ప్రభుత్వ పాఠశాల ప్రహరీలే లక్ష్యంగా అపరిశుభ్రంగా మార్చేస్తున్నారు.

#### ఎక్కడెక్కడంటే

పీలేరు పట్టణం కోటపల్లె జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల 1000 మంది విద్యార్థులకు ఉమ్మడిగా ఉన్న క్రీడా మైదానం. ఇది పీలేరు యల్లమంద బస్సు మార్గం అనుకుని ఉంది. రోడ్డు వెంట ప్రహరీ ఆనుకుని పిచ్చి మొక్కలు, కంప చెట్లు ఎపుగా పెరిగి పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి కావలిసల్లె ప్రాథమిక పాఠశాల, కోటపల్లెలోని మాజీ ఎమ్మెల్యే జీవీ శ్రీనాథరెడ్డి ఇంటి వెనుక ఉన్న ప్రాథమిక పాఠశాల వెనుక భాగంలో కూడా పెద్ద ఎత్తున చెత్తకుప్పలు వేస్తున్నారు. ఆర్టీసీ నల్లగుట్ట ప్రాంతంలో ఉన్న బైపాస్ ప్రాథమిక పాఠశాల, శ్రీనాథపురం ప్రాథమిక పాఠశాల, పాతబస్తీలోని ప్రధాన పాఠశాల ప్రహరీ ఆనుకుని దినసరి మార్కెట్ జరుగుతుంది ఇక్కడ కుళ్లిన కూరగాయలు తెచ్చి పాఠశాల ముందరే పడేస్తున్నారు.

#### పాఠశాలలు పరిసరాలు ఆపరిశుభ్రత

పాఠశాలల పరిసరాలు ఆపరిశుభ్రతకు కేంద్రంగా మారింది. సంబంధిత ప్రధానోపాధ్యాయులు మాకెందుకులే అనుకుంటూ వదిలేస్తున్నారు. దీంతో ప్రజలు ఇదే అవకాశంగా మార్చుకుంటే ఇళ్లల్లో కుళ్లిన వ్యర్థాలు, తడిపొడి చెత్తాచెదాం, ఇతర వ్యర్థాలను మూటలు కట్టి తెచ్చి ఇక్కడ పడేస్తున్నారు. ఫలితంగా ఉదయాన్నే పాఠశాలకు వస్తున్న విద్యార్థులకు గేటు వద్ద కుళ్లిన వ్యర్థాలు స్వాగతం పలుకుతున్నాయి. సంబంధిత ఉన్నత స్థాయి అధికారులైనా స్పందించి పేద పిల్లలు చదువుకుంటున్న ప్రభుత్వ పాఠశాలల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. పంచాయతీ అధికారులతో సమన్వయం చేసుకుని ప్రజలకు అవగాహన కల్పించి పాఠశాల పరిసరాల్లో చెత్తాచెదారం, వ్యర్థాలు పడేయకుండా అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఎంఈవో లోకేశ్వర్రెడ్డి వివరణ ఇచ్చారు.



ఆది నిమ్మాయపల్లె ఆనకట్ట వద్ద 42,500 క్యూసెక్కుల వరద నీరు పొంగిపొర్లుతున్న దృశ్యం

ప్రభాతవార్త ,రాజంపేట

## కలికిరిలో కుక్కల బెడద



కలికిరి, ఆగస్టు 16, ప్రభాతవార్త:
కలికిరి మండల కేంద్రంలో నడిరోడ్డులో కుక్కలు గుంపులు గుంపులుగా సంచరిస్తుండడంతో ప్రతినిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ద్విచక్ర వాహనదారులకు అడ్డంగా రావడంతో వాటిని తప్పించబోయి వాహనదారులు కింద పడి రక్తగాయాలకు గురవుతున్నారు. మరికొన్ని కుక్కలు వాహనదారులను వెంటపడి కరవడంతో పలువురు ఆసుపత్రి పాలవుతున్నారు. కుక్కల బెడద తప్పించాలని పలువురు వాహనదారులు మండలస్థాయి అధికారులకు మొరపెట్టుకుంటున్నారు. మరికొందరు స్థానిక పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. ఇకనైనా పంచాయతీ అధికారులు కుక్కల బెడద నుంచి స్థానిక ప్రజలను, వాహనదారులను కాపాడాల్సి ఉంది.

## ఉత్తమ సేవలకు ప్రశంశా పత్రం



గోపవరం ఆగస్టు 16. ప్రభాతవార్త
స్వాతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా 11 వ బెటాలియాన్, భాకరాపేట లో కానిస్టేబుల్ గా పనిచేయుచున్న బి. కోడూరు మండలం మాధవరాయని పల్లె కు చెందిన యంగళ జయ సుబ్బా రెడ్డి విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను జిల్లా కలెక్టర్ శ్రీ చెరుకూరు శ్రీధర్ మరియు మంత్రి ఫరూక్ చేతుల మీదుగా ప్రశంశా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా తోటి మిత్రులు, అధికారులు అభినందనలు తెలిపారు. ఇతను విధి నిర్వహణలో నే కాకుండా సమాజ సేవలో ఆత్మాత్మిక సేవలో పాల్గొని తన వంతు సహాయం చేస్తూ అందరి మన్ననలు పొందినారు

## ఉచిత బస్సు పథకంలో మాట మార్చి ఏమార్చిన చంద్రబాబు

ప్రొద్దుటూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త




ఉచిత బస్సు పథకం అమలులో మాట మార్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళలను ఏమార్చి మూడు రకాల బస్సులలోనే పథకం అమలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విమర్శించారు. శనివారం తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్త్రీ శక్తి మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ప్రారంభించిందని, కేవలం పల్లె వెలుగు, ఆల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ సర్వీసులలో మాత్రమే ఈ పథకాన్ని అమలు చేయడం మహిళలను మోసం చేయడమేనని అన్నారు. గత ఎన్నికలలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ ప్రకారం మహిళలు ఎక్కడినుండి ఎక్కడికైనా ఏ బస్సులోనైనా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని చెప్పి మూడు బస్సులకే పరిమితం చేయడం మహిళలను ఏమార్చడం కాదా అని ప్రశ్నించారు. ప్రొద్దుటూరు వాసులు విజయవాడ వెళ్లాలంటే ఉదయం 6 గంటలకు వెళ్లే ఎక్స్ ప్రెస్ బస్ సర్వీసే దిక్కా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎక్కడా కూడా ఈ పథకం కోసం నూతన బస్సులు కేటాయించక పోవడం దారుణమన్నారు. ఈ పథకం క్రింద ప్రొద్దుటూరు మహిళలకు ఒక్కొక్కరికీ రోజుకు ప్రభుత్వం ఇచ్చేది కేవలం 5 రూపాయలే అన్నారు. సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తూ నిత్యావసర ధరలు విపరీతంగా పెంచారని విమర్శించారు. ఇప్పటి కైనా ప్రభుత్వం ఉచిత బస్సు పథకాన్ని అంతరాష్ట్ర సర్వీసులతో సహా అల్ట్రా డీలక్స్ సూపర్ లగ్జరీ నాన్ స్టాప్ ప్రత్యేక బస్సుల లోని అన్ని సర్వీసులకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సామాన్య మహిళలు డీలక్స్ సూపర్ లగ్జరీ బస్సులు లో ప్రయాణం చేసే అర్హత లేదా అని ప్రశ్నించారు. మహిళలందరికీ ప్రతి బస్సులో ఉచితంగా ప్రయాణించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో నిత్యం ప్రశ్నిస్తూనే ఉంటూ శాంతియుత నిరసన చేపడుతామని హెచ్చరించారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 16, ప్రభాతవార్త :
స్థానిక శివాలయం సెంటర్లోని పుట్టపర్తి సర్కిల్ ఆవరణంలో మరియు రోటరీ సర్వీస్ కాంప్లెక్స్ ట్రస్ట్ ఆవరణంలో రోటరీ క్లబ్ రోటరీ సర్వీస్ కాంప్లెక్స్ ట్రస్ట్ మిడ్ టౌన్ రోటరీ క్లబ్ ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ ప్రొద్దుటూరు సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు సంస్థల అధ్యక్షులు గజ్జల వెంకటేశ్వర రెడ్డి,కోట శివ కుమార్ తిరుపతయ్య, భారతి లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాలాపన మరియు దేశభక్తి గీతాలను ఆలపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగఫలమే నేటి మన స్వాతంత్ర్య దినోత్సవ వేడుక అని దేశ ప్రజలందరూ కుల మత ప్రాంత భాష భేదం లేకుండా ఐకమత్యంతో సమ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని శాంతియుత సహజీవనంతో దేశ అభివృద్ధికి పాటుపడాలని గత వైభవ భారతి నిర్మాణానికి కంకణ బద్ధులై సమైక్యతా భావనతో దీక్ష తత్పరతలతో కృషి చేస్తూ ముందుకు సాగాలని స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో భారతదేశాన్ని జగద్గురువుగా ఆవిష్కరింపజేసే కార్యములో మనమందరము భాగస్వాములము కావాలని పిలుపునిచ్చారు భరతమాత ముద్దుబిడ్డలందరికీ 79 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కార్యదర్శులు షేక్ బాబా, ఎంపీ ఎన్ ప్రభు, వెంకట రాజు, సాయి ప్రీతి, ఎంవిఎన్ ప్రభు,డాక్టర్ సాధు గోపాలకృష్ణ, దొంతు బాలాజీ,జి రామకృష్ణ, బి జాకీర్ అహ్మద్,ఎం సూర్యనారాయణ రెడ్డి,ఎండి అయుబ్ ఖాన్, మల్లికార్జున,ఎస్ రాంప్రసాద్ రెడ్డి, రవికుమార్ రెడ్డి వెంకటేశ్వర ప్రసాద్ కే రాజకుమార్ రవికుమార్ వంకదార నరసింహారావు తిరుమల బాల సూర్యరావు ఖాదర్ భాషా డాక్టర్ హరీష్ కుమార్ ఫిజియోథెరపిస్ట్ సత్య ప్రవీణ్ తుకారం ముడియం జగదీష్ బచ్చు కిరణ్ కుమార్ తల్లం సూర్యనారాయణ అవ్వరు శ్రీనివాసులు వరదరాజులు సురేంద్రనాథ్ రెడ్డి అనురాధ మణి కృప ఉషారాణి మణిశయన కళ్యాణి సునంద రాజ్యలక్ష్మి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఉత్తమ సేవా అవార్డు అందుకొన్న ఎస్ఐ

కురబలకోట, ఆగస్టు 16 ప్రభాతవార్త :



స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ముదివేడు ఎస్ఐ దిలీప్‌కుమార్‌కు ఉత్తమ సేవా అవార్డును అందుకొన్నారు. ముదివేడు ఎస్ఐగా ఆయన బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి తమ ప్రతిభ కనపరచి మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ పలు కేసులను చేదించి, పరిష్కరించినందుకు గానూ జిల్లా కేంద్రమైన రాయచోటిలో శుక్రవారం జరిగిన స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో మంత్రి మండపల్లి రాంప్రసాద్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, ఎస్‌పి విద్యాసాగర్‌నాయుడల చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డును అందుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు మరింత బాధ్యత పెరిగిందన్నారు. ముదివేడు పోలీసు సిబ్బంది ఆయనను అభినందించారు.

చివరి ఆయకట్టుకు సాగునీరు అందించి

## రైతుల ముఖాల్లో వెలుగులు నింపుతాం



పోరుమామిళ్ల రూరల్, ఆగస్టు 16ప్రభాతవార్త:
బద్వేలు నియోజకవర్గంలో చివరి ఆయకట్టుకు సాగునీరు అందించి రైతుల ముఖాల్లో వెలుగులు నింపు తామని తెలుగుదేశం పార్టీ నియోజ కవర్గ ఇంచార్జి రితీష్ రెడ్డి పేర్కొన్నారు. బి.కోడూరు మండలంలోని దిగువ సగిలేరు ప్రాజెక్టు నుండి చెరువుల కు నీటిని కూటమి నాయ కులు,అధికారులతో కలిసి నీటిని విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ రైతులకు, ప్రజలకు ఈరోజు పవిత్రదినం లో సాగునీటిని విడుదల చేయడం శుభసూచికంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు ఆదేశాల మేరకు అన్ని ప్రాజెక్టుల లో నీళ్లు నింపి అక్కడ నుండి ప్రతి చెరువుకు నీటిని అందించి పచ్చని పైర్లు కళకళలాడుతూ ఉండాలన్నా రు. అధికారులు ఎటువంటి ఇబ్బందు లు లేకుండా రైతులకు సాగునీటి ని అందించాలని కోరారు. బద్వేలు నియోజకవర్గంలో హార్టికల్చర్ హబ్ గా మార్చుతామని చెప్పారు. సగిలేరు ప్రాజెక్టు ఎడమ కాలువ మరమ్మతులలో భారీగా అవినీతి చేసుకుందని,కేవలం మట్టి పనులు చేసి సిమెంట్ లైనింగ్ వర్కులు చేయకుండా ఉన్న డబ్బు వైస్సార్సీ పి పాలకులు డిచుకున్నారన్నారు. భూకబ్జాలలో వైస్సార్సీపి నాయకు లు ఎవరిని చూసినా వంద ఎకరాలకు మించి అవతలే ఉందన్నారు. వీరి బాగోతాలు తొందరలో వెలుగు చూస్తాయన్నారు.

## ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్, లైసెన్సు తప్పనిసరి



కలికిరి, ఆగస్టు 16, ప్రభాతవార్త:
ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, మరియు లైసెన్సు కలిగి ఉండాలని కలికిరి నూతన సీఐ అనిల్‌కుమార్ సూచించారు. శనివారం కలికిరిలో వాహనాలను తనిఖీ చేసి సరైన పత్రాలు లేని వారికి జరిమానా విధించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వాహనదారులు మైనర్లకు తమ వాహనాలు ఇవ్వరాదన్నారు. వాహనాలకు సంబంధించి రికార్డులు సక్రమంగా ఉంచుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై మహబూబ్ బాషా, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన

ప్రొద్దుటూరు క్రైం, ఆగస్టు 16, ప్రభాతవార్త:
ప్రొద్దుటూరు రూరల్ పోలీసు స్టేషన్ పరిదిలోని ఆటోనగర్ నందు శనివారం రోడ్డు భద్రత మరియు పలు రకాల నేరాలపై ఎస్సై కేసీ రాజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోటారు సైకిల్ నడుపు వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు. అలాగే వాహనాలకు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనం నడిపితే జరిమానాలు తప్పవన్నారు. సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎవరైనా మీ ఇల్లు, షాపుల వద్ద అనుమానాస్పదంగా తరుగుతుంటే తమకు సమాచారం అందించాలన్నారు. ఆన్‌లైన్ నేరాల పట్ల ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

## కారు ఢీకొని వృద్ధురాలి మృతి

పీలేరు, ఆగస్టు 16 ప్రభాతవార్త:
కారు ఢీకొని వృద్ధురాలు మృతి చెందిన సంఘటన గాయంవారిపల్లె వద్ద చోటు చేసుకుంది. సదుం మండలం కమ్మొళ్లపల్లె పంచాయతీ బల్లావారిపల్లెకు చెందిన కె. సుగుణ (65) శనివారం తన కుమార్తె ఇంటికి మండలంలోని గాయంవారిపల్లెకు వచ్చింది. తిరుగు ప్రయాణంలో పీలేరు గాయంవారిపల్లె బస్టాఫ్ వద్ద రోడ్డుపైకి వచ్చింది. మదనపల్లె జాతీయ రహదారి వెలుతున్న కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో సుగుణ అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పీలేరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లోకేష్ తెలిపారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

పీలేరు, ఆగస్టు 16 ప్రభాతవార్త:



శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు పీలేరులో ఘనంగా నిర్వహించారు. శనివారం స్థానిక ఆర్యవైశ్య కల్యాణమండపంలో యాదవుల ఆధ్వర్యంలో శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. అనంతరం స్వామివారిని పట్టణంలో మంగళవాయిద్యాలు, పిల్లన గ్రోవి నడుమ ఘనంగా ఊరేగింపు చేపట్టారు. శ్రీకృష్ణుని వేషధారణలు ఆకట్టుకున్నాయి. భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మరణానంతరం కూడా మానవత్వం

జమ్మలమడుగు, ఆగస్టు 16, ప్రభాతవార్త:



జమ్మలమడుగు మండల వేపరాల నందు నివాసం ఉంటున్న అలిశెట్టి లక్ష్మి(69) అనే వృద్ధురాలు అనారోగ్యంతో మృతి చెందారు. అంతిమ సంస్కరణలకు బంధువులు ఎవరూ ముందుకు రాకపోవడంతో ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్‌యూ ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ అహ్మద్ హుసేన్‌ని సంప్రదించగా వారు వెంటనే స్పందించి శనివారం ఉదయం హిందూ స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారం అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ ఛైర్మన్ మోరే లక్ష్మణరావు, టౌన్ ప్రెసిడెంట్ అహ్మద్ హుసేన్, సుభహాన్, ట్రెజరర్ భార్గవ్ సాయి, ముని, సాయి, కృపా అగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు సుమన్‌బాబు, ప్రసన్నకుమార్, సురేష్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. మా శ్రీ అమ్మ శరణాలయంలోని వృద్ధులకు సహాయం చేయదలచిన దాతలు 8297253484, 9182244150 నంబర్లను సంప్రదించాలలని కోరారు.

## అభయాంజనేయ స్వామికి పూజలు

జమ్మలమడుగు, ఆగస్టు 16, ప్రభాతవార్త:



శ్రావణమాసం సందర్భంగా మైలవరం మండలం గొల్లపల్లి, ఉప్పలపాడు గ్రామంలో వెలసిన శ్రీ అభయాంజనేయస్వామిని తెదేపా నియోజకవర్గం జమ్మలమడుగు ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గొల్లపల్లి నరసింహులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభ్నుత్వతోనే అభివృద్ధి సాధ్యం

జడ్పీటీసీ లతారెడ్డిని ఘన సన్మానం



వేంపల్లె :ఆగష్టు 16 :(ప్రభాత వార్త)
అభివృద్ధి, సంక్షేమమే టిడిపి కూటమి ప్రభుత్వ లక్ష్యమని వేంపల్లె మండల టిడిపి మైనారిటీ కన్వీనర్ తెలంగాణ వలి అన్నారు. శనివారం టిడిపి ఇంఛార్జి బిటెక్ రవి, పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతారెడ్డిని వేంపల్లి మండల మైనారిటీ కన్వీనర్ తెలంగాణ వలి కుటుంబ సభ్యులు కలిసి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. జడ్పీటీసీగా గెలుపొందిన సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గడిచిన ఏడాది కూటమి పాలనలో ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారన్నారు. ఒకవైపు ప్రజా సంక్షేమం, మరోవైపు రాష్ట్రాభివృద్ధికి సిఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. అలాగే పులివెందుల నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి ఇంచార్జీ బిటెక్ రవి అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. అంతేకాకుండా అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. చంద్రబాబు సారధ్యంలో ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పాలన పట్ల ప్రజలు సుభిక్షంగా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో మండల మైనారిటీ కన్వీనర్తెలంగాణ వల్లీ కుటుంబ సభ్యులు వాహీదా అబిదా తదితరులు ఉన్నారు..

## ఏంపీ విడుదల కావాలని ప్రత్యేక పూజలు



కొబ్బరికాయలు కొడుతున్న వైసిపి నాయకులు

పీలేరు ఆగస్టు 16 ప్రభాతవార్త:
స్థానిక ప్రభుత్వాసుపత్రి ఆవరణంలో వెలిసిన శ్రీ శ్రీ శ్రీ రౌద్రాల అంకాలమ్మ ఆలయంలో శనివారం వైసీపీ నాయకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం వారు మాట్లాడుతూ అక్రమ లిక్కర్ కేసులో జైల్లో ఉన్న రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్రెడ్డి విడుదల కావాలని కోరుతూ వైఎస్సార్సీపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం స్థానిక రౌద్రాల అంకాలమ్మ ఆలయంలో తిమ్మాపురంకు చెందిన బాబు, శారదమ్మ దంపతుల ఆధ్వర్యంలో 300 కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రెడ్ బుక్ రాజ్యాంగంలో భాగంగా, పెద్దిరెడ్డి కుటుంబంపై కక్షగట్టి ఎంపీని అక్రమంగా అరెస్ట్ చేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు హరిత, చక్రధర్, ఆనంద్, అమరనాథరెడ్డి, ఉదయ్, నారే వెంకటరమణారెడ్డి. షాకీర్, రమేష్రెడ్డి. కుచ్చు. జయపాల్రెడ్డి. పెద్దోడు. జయరామచంద్రయ్య. శ్రీనివాసులురెడ్డి. చావూద్. సురేంద్రరెడ్డి. విక్టరీ వెంకటరమణారెడ్డి, రియాజ్. అనుష్క, మునీర్, సహదేవరెడ్డి. నాగేశ్వరి, టర్నింగ్ సూరి తదితరులు పాల్గొన్నారు.

## కోనేరులో గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

బద్వేలు, ఆగస్టు 16, ప్రభాతవార్త
బద్వేల్ నియోజకవర్గంలోని అట్లూరు మండల పరిధిలోని లంక మల్ల కోనేరులో శుక్రవారం మైదుకూరుకు చెందిన నలుగురు వ్యక్తులు ఈతకు వెళ్లి ఒక వ్యక్తి గల్లంతైన విషయం పాఠకులకు విధితమే. నీటిలో గల్లంతైన హబీబుల్లా (36) అనే వ్యక్తి కోసం అట్లూరు పోలీసులు మరియు ఫైర్ సిబ్బంది శుక్రవారం రాత్రి నుంచి అతి కష్టం మీద గాలింపు చర్యలు చేపట్టారు. ఆ గాలింపు చర్యలలో భాగంగా శనివారం మధ్యాహ్నం ఎట్టకేలకు 20 అడుగుల లోతులో ఉన్న ఉన్న హబీబుల్లా మృతదేహాన్ని బయటకు తీశారు. ఈ మేరకు మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం బద్వేలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## పంటల భీమా గడువు పొడిగింపు

దువ్వూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త:
ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం కింద రైతులు తాము సాగు చేసిన పంటలను భీమా చేసుకునేందుకు గడువును ఆగస్టు 31వరకు పొడిగించినట్లు మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి తెలిపారు. మండలంలో వరి, జొన్న, ఉల్లి, పసుపు వంటి పంటలు సాగు చేసిన రైతులు తమ పంటను భీమా చేసుకోవడానికి ఆగస్టు 15వరకు గడువు ఉండేదని దానిని కేంద్ర ప్రభుత్వం దానిని ఈ నెల చివరి వరకు పొడిగించిందని అన్నారు. ఎవరైనా రైతులు ఇంకా పంటల భీమా చేసుకోకపోతే ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. వ్యవసాయ సహాయకుని వద్దకు వెళ్లి పంట ధ్రువీకరణ పత్రాన్ని పొంది మీసేవ కేంద్రాల్లో నిర్ణీత ప్రీమియం చెల్లించి పంటల భీమా చేయించుకోవాలని తెలిపారు.

## మండల వాసికి కేంద్ర హోం శాఖ అత్యున్నత అవార్డు పురస్కారం



ఒంటిమిట్ట ఆగస్టు 16( ప్రభాతవార్త)
ఒంటిమిట్ట మండలం చెర్లోపల్లి గ్రామానికి చెందిన యెన్నం.శ్రీనివాసులు రెడ్డి సిఐఎస్ఎఫ్ , ఎన్ ఐ ఎస్ ఏ ఇన్స్పెక్టర్గా బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో కేంద్ర హోమ్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అటి ఉత్క్రిష్ట్ సేవా పడాక్ అవార్డు పురస్కారం అందుకోవడం జరిగింది. ఈ మేరకు ఎన్ ఐ ఎస్ ఎఫ్ కార్యాలయంలో శుక్రవారం ఐ జి దినేష్ ప్రతాప్ పరిహార్ చేతుల మీదుగా శ్రీనివాసులు రెడ్డి అవార్డు తీసుకోవడం జరిగింది. ఈయన గతంలో వివిధ మెడల్స్ వివిధ పురస్కారాలు అందుకున్నాడు. ఎన్ ఈ ఆర్, ఎఫ్ హెచ్ క్యూ, ఎన్ఐఏ సంస్థలలో బాధ్యతలు నిర్వహించడం జరిగింది. మండల వాసికి కేంద్ర పురస్కారం అందడంతో మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## ఇస్కాన్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

40వేల మందికి అన్నప్రసాద వితరణ

ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 16, ప్రభాతవార్త :



స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో శనివారం అంతర్జాతీయ కృష్ణచైతన్య సంఘం (ఇస్కాన్) ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం ఇస్కాన్ కేంద్రంలో శ్రీకృష్ణ బలరాముల విగ్రహాలకు విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేశారు. హరినామ సంకీర్తన, భక్తిగీతాలాపనలు, భజనలు చేసి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. సాయంత్రం మున్సిపల్ హైస్కూల్ మైదానంలో శ్రీకృష్ణబలరాముల ఉత్సవ మూర్తులకు విశేష పూజలు చేసి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం హరినామ సంకీర్తన, కృష్ణలీలా ప్రవచనం, 7 గంటలకు గౌరహారతి, భగవద్గీతా ప్రవచనాల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన కంస వధ నాటక ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. పాల్గొన్న భక్తులకు లందరికి స్వామివారికి ప్రీతికరమైన చెన్నలడ్డూను ప్రసాదంగా అందించారు. రాత్రి దేవతా మూర్తుల విగ్రహాలకు మహాశంఖాభిషేకం, మహాపుష్పాభిషేకం. మహాహారతి, తీర్థప్రసాద వినియోగం చేశారు. స్వామివారిని దర్శించు కునేందుకు వచ్చిన భక్తులతో మున్సిపల్ హైస్కూల్ మైదానం కిటకిట లాడింది. సాయంత్రం 4.30 నుంచి 11 కౌంటర్లను ఏర్పాటు చేసి 40 వేల మంది భక్తులకు అన్న ప్రసాద వినియోగం చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగ కుండా 400 మంది పైగా వాలంటీర్లు, ఎన్సీసీ బృందం, భక్తులు, పోలీసులు సేవలందించారు. కార్యక్రమంలో ఇస్కాన్ ప్రతినిధులు మధురేసుదాసు, నిరంజన్ గోవిందదాసు, భక్తులు పాల్గొన్నారు.



## శ్రీ వేంకటేశ్వర స్వామికి విశేష పూజలు



బద్వేల్ అర్బన్, ఆగస్టు 16, ప్రభాతవార్త
శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి మరియు అభయ అంజనేయ స్వామి దేవాలయంలో శనివారం వీరేశాచార్యులు ఆధ్వర్యంలో వేంకటేశ్వర స్వామికి పంచామృత అభిషేకం, కుంకుమ అర్చన పలు రకాల విశేష పూజలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ప్రత్యేక అభిషేక దాతలుగా పాపి శెట్టి వీరాంజనేయులు సతీమణి రాజేశ్వరి , పత్తి కృష్ణ కుమార్ సతీమణి పుష్పలత పబ్బతి చక్ర పాని సతీమణి శ్రీ దేవి పుట్నల్ల లక్ష్మీ నారాయణ రెడ్డి సతీమణి స్వర్ణ లత నాగేంద్ర నాథ రెడ్డి సతీమణి ఉమా మహేశ్వరి కుటుంబ సభ్యులతో పాటు మాలేపాటి సుధాకర్ సతీమణి సుప్రియ కుటుంబ సభ్యులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## కరుడుగట్టిన నేరస్థుడు జైలు నుంచి పరార్

ప్రొద్దుటూరు క్రైం, ఆగస్టు 16, ప్రభాతవార్త:
ప్రొద్దుటూరు సబ్ జైలు నుంచి శనివారం ఓ చోరీ కేసులో నిందితుడైన కరుడు గట్టిన నేరస్థుడు మహ్మద్ రఫీ (27) ఉదయం 6 గంటలకు జైలు నుంచి పరారయ్యాడు. జైలు గోడ ఎక్కి ట్రాఫిక్ పీఎస్ సమీపంలో గల కరెంటు తీగలు తొలగించి పరారయ్యాడు. దీంతో జైలు సిబ్బంది నేరస్థుడి కోసం వేట ప్రారంభించారు. డీఐజీ రవికిరణ్ అతనిపై విచారణకు ఆదేశించారు. దువ్వూరు మండలం జిల్లెల్ల పంచాయతీ పెద్ద బాకరాపేటకు చెందిన దూదేకుల తిమ్మారెడ్డి మహ్మద్ రఫీ రాష్ట్ర వ్యాప్తంగా 40 పోలీసు స్టేషన్లలో కేసులున్నాయి. ఇందులో భాగంగా వెలుగోడు, గోనిగట్ల, ఓర్వకల్లు, ఉదండకొండ, చాగలమర్రి, ఆళ్లగడ్డ, నందలూరు, నందవరం, జమ్మలమడుగు, ముద్దనూరు, రాప్తాడు, గార్లదిన్నె, పెద్దమడుగూ రు, సింగనమల, నంద్యాల, డోన్, దువ్వూరు, ఖాజీపేట, కలమల్ల, మైదుకూరు, రాజు పాలెం తదితర పీఎస్ పరిధిల్లో చోరీ కేసులు నమోదయ్యాయి. రాప్తాడు కేసులో మే 3న విడుదలై వరుసగా 4 దొంగతనాలు చేసి 5వ చోరీ టంగుటూరులో చేస్తూ నంద్యాల వెంకట సుబ్బయ్య ఇంట్లో పట్టుకున్నారు. మహ్మద్ రఫీ యజమానిని కొట్టడంతో తలకు గాయా లయ్యాయి. చుట్టుపక్కల వారిని పట్టుకొని పోలీసులకు అప్పగించారు. ఈ కేసులో ఈనెల 13న కోర్టుకు హాజరుపరచగా వారు రిమాండ్ విధించారు. శనివారం ఉదయం 6 గంటలకు జైలు నుంచి పరారయ్యాడు. ఇతని కోసం పోలీసులు గాలిస్తున్నారు. దొంగతనాలకు పాల్ప డుతున్న మహ్మద్ రఫీ ప్రస్తుతం హైదరాబాదు శంషాబాద్ రాళ్లగూడలో నివాసం ఉంటు న్నట్లు తెలుస్తోంది.



గతంలో స్థానికులు పోలీసులకు అప్పగించిన దృశ్యం



నేరస్థుడు మహ్మద్ రఫీ

## బద్వేల్ లో వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు

బద్వేలు అర్బన్, ఆగస్టు 16, ప్రభాతవార్త
బద్వేల్ మున్సిపాలిటీ పరిధి అనంతగిరి క్షేత్రంలోని శ్రీకృష్ణ గీత మందిరములో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకొని శనివారం శ్రీకృష్ణ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జామునండి ఆలయ ధర్మకర్తయానకి పెంచలయ్య, ఉత్సవ కమిటీ అధ్యక్షులు బోవిళ్ల సుబ్బారెడ్డిల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీకృష్ణునికి వివిధ రకాల ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు. అలాగే శ్రీ కృష్ణ అష్టమి పురస్కరించుకొని రుక్మిణి శ్రీకృష్ణుని కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని కనుల పండగగా నిర్వహించారు. స్వామివారి కల్యాణంలో పలువురు భక్తాదులందరూ పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. అనంతరం కళ్యాణం లో పాల్గొన్న పలువురికి అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెక్రటరీ బోవిల్ల నందగోపాల్ రెడ్డి, క్యాషియర్స్ చెన్నుపల్లె రమణారెడ్డి, గోనుగుంట వెంకటసుబ్బారెడ్డి, మరియు ఉత్సవ కమిటీ సభ్యుల తో పాటు డాక్టర్ బి జె ఎస్ ఆర్, సుభాష్ గాయత్రి కళాశాల ఆధ్యాపక బృందం, పట్టణ పరిసర ప్రాంత ప్రజలు పలువురు పాల్గొన్నారు





## సీఎం సహాయ నిధి పేదలకు ఒక వరం



ఓబులవారిపల్లి ఆగస్టు 16 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సీఎం సహాయ నిధి పేదలకు ఒక వరం అని రైల్వేకోడూరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్పు ఆరవ శ్రీధర్ అన్నారు ఆదివారం మండల పరిధిలోని ముక్కు వారి పల్లి గ్రామంలో ఆయన వైకోట గ్రామానికి చెందిన అంకేపల్లి మరియు ఓబులవారిపల్లి పుల్లంపేట మండలాలకు చెందిన సీఎం సహాయ నిధి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఎం సహాయ నిధి సభ్యుల ఉద్దేశించి మాట్లాడుతూ పేదలకు సీఎం సహాయనిధి ఒక వరం లాంటిదని అలాగే భవిష్యత్తుకు భరోసా కల్పిస్తుందని వారు సూచించారు రాష్ట్రంలో ఎప్పుడు లేని విధంగా కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కోట్లాది రూపాయలు రాష్ట్రంలో సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులందరికీ లక్షలాది రూపాయలు చెక్కులను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబులవారిపల్లి పుల్లంపేట రైల్వేకోడూరు మండలాల నుంచి కార్యకర్తలు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## వైద్య శాఖకు అవార్డుల పంట

(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)



పుల్లంపేట మండలంలో వైద్య శాఖకు 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పలువురి ఉద్యోగులకు అవార్డుల పంట పండింది. మండల ఆరోగ్యశాఖ ప్రధాన వైద్యాధికారి సానేశేఖర్, డాక్టర్. మనోజ్ చంద్ర, ఫార్మసిస్ట్ .కృష్ణ ఏఎన్ఎం .లక్ష్మీనారాయణమ్మ ఎంఎల్‌హెచ్ పి .కోటేశ్వరరావు లకు అవార్డులు దక్కాయి. అలాగే రాజంపేట సబ్ కలెక్టర్ చేతుల మీదుగా బెస్ట్ అవార్డును ఏఎన్ఎం లక్ష్మీ నారాయణమ్మ., మెడికల్ ఆఫీసర్ మనోజ్ జిల్లా కలెక్టర్, మంత్రి చేతుల నుండి అవార్డులు అందుకున్నారు.

## కనుల పండుగ కృష్ణాష్టమి వేడుకలు

(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)



కృష్ణాష్టమి పండుగ సందర్భంగా రాజంపేట మండలం మదన గోపాలపురంలోని శ్రీకృష్ణ ఆలయంలో శనివారం కన్నుల పండుగా శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ అధినేత కొండూరు శరత్ కుమార్ రాజు ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు జరిగాయి. రుక్మిణి సమేత శ్రీ కృష్ణ కళ్యాణోత్సవం వేద పండితులు మంత్రోక్షణల మధ్య సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. కళ్యాణోత్సవంలో భక్తులు వినివిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రాజు, విశ్వనాథరాజు రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేద పండితులు కృష్ణ తత్వాన్ని భక్తులకు వినిపించారు. శరత్ కుమార్ రాజు మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలు నేటి తరానికి అర్థం కావాలంటే పండుగలను సంప్రదాయబద్ధంగా, వేదానుసారంగా నిర్వహించాల్సి ఉందన్నారు. అనంతరం భక్తులకు ప్రసాదు వినియోగం జరిగింది.

## వికలాంగు పింఛన్ల తొలగింపు పునరాలోచించాలి

### వికలాంగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల ఓబులేష్




బద్వేల్ అర్బన్ ఆగస్టు 16 ప్రభాతవార్త :

రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి వికలాంగుల పెన్షన్లను తొలగించే ప్రక్రియను ప్రభుత్వం నిలుపుదల చేయాలని వికలాంగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎడ్ల ఓబులేసు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం బద్వేల్ వికలాంగుల కార్యాలయం నందు కార్యకర్తల సమావేశం నందు రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల ఓబులేసు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రీవెరిఫికేషన్ పేరుతో వికలాంగుల పెన్షన్ తొలగించడం సరైనటువంటి పద్ధతి కాదన్నారు. నిజమైనటువంటి వికలాంగులను రీ వెరిఫికేషన్ పేరున తొలగించటం ఏంటని ప్రశ్నించారు. కొంతమందికి వైకల్య పర్సంటేజ్ తగ్గించడం లేదా తొలగించడం వంటివి వాటి ద్వారా నిజమైనటువంటి వికలాంగులకు అన్యాయం జరిగింది. గతంలో 80 శాతం పైబడి వైకల్యం ఉన్నట్లు నిర్ధారించినటువంటి డాక్టర్లు ఇప్పుడు వైకల్యం లేదని నిర్ధారిస్తున్నారు. వికలాంగులు శారీరక మానసిక వివిధ రకాల అంగవైకల్యంతో బాధపడుతున్నటువంటి వారికి పెన్షన్లు తొలగించడం వల్ల కుటుంబంలో భారము పెరిగి జీవనోపాధి కష్ట సాధ్యమై ఇబ్బందులు పడే పరిస్థితి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తీసుకున్నటువంటి నిర్ణయాన్ని పునర్ ఆలోచించి అర్హులైన వికలాంగులందరికీ న్యాయం చేయాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. వికలాంగుల సమావేశంలో ఏరియా అధ్యక్షులు గొడుగునూరు బాలరాజు పట్టణ అధ్యక్షులు చింతకుంట రఫీ ఉపాధ్యక్షులు కేసి మోలాలి, సలహాదారులు గంగనపల్లి మురళి, సభ్యులు, చెన్నయ్య, ఆచారి, ఖాదర్ భాష, కేశవయ్య, లక్ష్యం పాలెం గురవయ్య పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణ జన్మాష్టమి

పెనగలూరు ఆగస్టు 16 ప్రభాతవార్త



శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని శనివారం మండలంలోని పలు గ్రామాలలో ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. జెట్టి వారి పల్లి నాగలేసు గుట్టపైన వెలసియున్న నారాయణ ఆశ్రమంలోని వేణు గాన పాలరాతికృష్ణుని భక్తుల దర్శించుకుని పూజలు చేశారు భక్తులచే హోమగుండ పూజా కార్యక్రమాలు జరిపించారు. గురువుల ద్వారా ఆధ్యాత్మిక ప్రవచనాలు వినిపించారు మధ్యాహ్నం భక్తులకు ఘనంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇలా ఉండగా పెనగలూరు లో గల వేణుగోపాల స్వామి దేవాలయం ఈటి మాపురం, కొండూరు హరిజనవాడలో గల శ్రీకృష్ణ, వేణుగోపాలని దేవాలయాలలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఇదిలా ఉండగా తమ ఇళ్లలోని చిన్నారులను బాలకృష్ణ, చిన్ని కృష్ణ, గొల్లభామ వేషధారణలు గావించి ప్రజల తమ భక్తిని చాటుకున్నారు.

## క్రీడాకారునికి ఆర్థిక సహాయం

బద్వేలు, ఆగస్టు 16, ప్రభాత వార్త

బద్వేలులోని దూదేకుల వీధికి చెందిన క్రికెట్ ఆటగాడు మోలాలి (రైలు) గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ నేపథ్యంలో పట్టణానికి చెందిన లెజెండ్ క్రికెట్ టీం తరఫున మోలాలికి శనివారం ఆర్థిక సహాయం అందించారు. మోలాలి హాస్పిటల్ ఖర్చుల కొరకు బద్వేల్ లోని క్రికెట్ క్రీడాకారులు తమ వంతు సహాయంగా కొంత నగదును అందించడం జరిగింది. ఈ మేరకు ఆయన ఆరోగ్యం బాగుపడి త్వరగా కోలుకుని ఆసుపత్రి నుంచి ఇంటికి రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మోలాలి మాట్లాడుతూ తనపై ప్రేమతో క్రీడాకారులు అందించిన సహాయానికి ఎల్లవేళలా తాను రుణపడి ఉంటానని తెలిపారు. తనకు సహాయం అందించిన ప్రతి ఒక్క క్రీడాకారునికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు



## ఉచిత బస్సు ప్రయాణంపై మహిళల సంతృప్తి



పెనగలూరు ఆగస్టు 16 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన శ్రీ శక్తి పథకంలో భాగంగా శుక్రవారం సాయంత్రం నుంచి అమలులోకి తీసుకువచ్చిన మహిళలకు విశిష్ట బస్సు ప్రయాణం పై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని టిడిపి యువ నాయకుడు షేక్ అమీరుల్లా తెలిపారు. శుక్రవారం సాయంత్రం రాజంపేట నుంచి వయా ఓబిలి మీదుగా సిద్ధ వరం వెళుతున్న బస్సులోని మహిళా ప్రయాణికులతో ఓబిలిలో వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉచిత బస్సు ప్రయాణం పై ప్రతి మహిళ సంతృప్తి వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు శుభాభివందనములు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబిలి మాజీ సర్పంచులు ఎస్ హబీబుల్లా,అరిఫ్ బాబు, ఎస్ నాగేంద్ర,ఎస్ మీరావలి, జి మొహిద్దిన్, టి చందు, టి గణేష్, ఎస్ గౌస్, ఎస్ ఆసిఫ్ ఎస్ హరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వెస్ట్ బెంగాల్ యువకుడు మృతి

మదనపల్లి క్రైమ్ ఆగస్టు 16 ప్రభాతవార్త.



వెస్ట్ బెంగాల్ యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. చేతులు, కాళ్లు కట్టేసిన ఆనవాళ్లు ఉండడం, శరీరంపై దాడిచేసిన రక్తపుగాయాలు ఉండడంతో ఎవరైనా దారుణంగా కొట్టి, హత్య చేసి రైల్వే ట్రాక్ పక్కన పడేశారా అన్న అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఈ సంఘటన శనివారం మదనపల్లె మండలంలో వెలుగు చూసింది. రైల్వే పోలీసులు కథనం మేరకు వెస్ట్ బెంగాల్ రాష్ట్రానికి చెందిన ముజమ్మల్ కుమారుడు ఖాదీర్ (30) 8 సంవత్సరాల నుంచి మదనపల్లెలో కాంట్రాక్టర్ పనులు, బ్రిడ్జి పనులు చేసుకుంటూ జీవనం చేసేవాడు. రైల్వే ట్రాక్ బ్రిడ్జి వద్ద గుర్తుతెలియని శవం పడి ఉండడాన్ని గుర్తించిన స్థానికులు మదనపల్లె తాలూకా పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతదేహం పడి ఉన్న ప్రదేశం రైల్వే డిపార్ట్మెంట్ కి చెందిన కావడంతో కదిరి రైల్వే పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో కదిరి రైల్వే పోలీసులు వచ్చి పరిశీలించి కేసు నమోదు చేసుకున్నారు. మృతదేహాన్ని గుర్తుపెట్టిన కాంట్రాక్టర్ ఖదీర్‌గా నిర్ధారణ చేశారు. మృతదేహాన్ని శవ పరీక్షల నిమిత్తం మదనపల్లి ఆసుపత్రి మార్చరికి తరలించారు.

## ఆలయ చైర్మన్ పదవిని వాల్మీకులకే కేటాయించాలి



మదనపల్లె క్రైమ్, ఆగస్టు 16 ప్రభాతవార్త.

ప్రముఖ పుణ్యక్షేత్రం, వాల్మీకి బోయల ఆడబిడ్డ అయిన బోయకొండ గంగమ్మ ఆలయ చైర్మన్ పదవిని వాల్మీకులకే కేటాయించాలని వాల్మీకి మహాసేన డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విఎంఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ముత్తారాసి హరికృష్ణ మాట్లాడుతూ రాజకీయ నాయకులు వాళ్ల స్వార్థం కోసం వాల్మీకుల బోయకొండ చైర్మన్ పదవిని ఇంతవరకు వాల్మీకులకు కేటాయించలేదని ఆరోపించారు. వాల్మీకుల ఆరాధ్య దైవం, వాల్మీకుల ఆడబిడ్డ అయిన బోయకొండ గంగమ్మ చైర్మన్ పదవిని వాల్మీకులకే కేటాయిస్తామని గతంలో అన్ని రాజకీయ పార్టీలు హామీలు ఇచ్చినప్పటికీ ఇంతవరకు ఎవరు అమలు చేయలేదని దుయ్యబట్టారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీకోసం కష్టపడి పనిచేసిన వాల్మీకి బోయలు ఎంతోమంది ఉన్నారని వారిని గుర్తించి ఆలయ చైర్మన్ పదవి ఇచ్చి ఆత్మగౌరవాన్ని నిలపాలన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో భర్తీ చేస్తున్న నామినేటెడ్ పదవుల్లో కూడా వాల్మీకులకు ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. వాల్మీకి ఫెడరేషన్ కు నిధులు సమకూర్చి, అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు చిప్పిలి చిన్నరాయప్ప, డాక్టర్ శ్రీనివాసులు, సుధాకర్, శ్యాంప్రసాద్, నరసింహులు, చందు, కన్నయ్య, హరి, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## 108 సిబ్బందికి అవార్డు పురస్కారం

ఒంటిమిట్ట ఆగస్టు 16( ప్రభాతవార్త)



79వ స్వాతంత్ర దినోత్సవం వేడుకల్లో ఒంటిమిట్ట వైద్యశాలలో 108 వాహనంలో విధులు నిర్వహిస్తున్న ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్స్(ఏ) నాగబాబుకు, బెస్ట్ పైలట్ సిద్ధయ్యకు డి ఎంహెచ్ ఓ కార్యాలయంలో డిఎంహెచ్ఓ నాగరాజు విధులకు తగ్గ అవార్డు పత్ర పురస్కారాన్ని అందించి అభినందించడం జరిగింది. అదేవిధంగా కడప జిల్లాలో నలుగురూ బెస్ట్ పైలట్లకు అవార్డు పత్రం అందించారు. తాము చేస్తున్న విధులకు అభినందిస్తూ ఈ అవార్డు పత్రాలను అందించారు. ఈ కార్యక్రమం లో కడప డివిజనల్ సూపర్వైజర్ షరీఫ్, జిల్లా మేనేజర్ సుబ్రమణ్యం ఆధ్వ ర్యంలో 108 సిబ్బందికి అవార్డు పత్రాలు లభించాయి. ఇదేవిధంగా ప్రజా సేవ చేస్తూ విధులు నిర్వహించాల్సిందిగా ఉన్నత స్థాయి కోరడం జరిగింది.

## జడ్పిటిసి ముద్దు కృష్ణారెడ్డికి ఘన సన్మానం



సిద్ధవటం ఆగస్టు 16 ప్రభాతవార్త

ఒంటిమిట్ట జడ్పిటిసి అద్దలూరి ముద్దుకృష్ణారెడ్డికి, రాజంపేట పార్లమెంటరీ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజుకి సిద్ధవటం మండలంలోని తెలుగు తమ్ముళ్లు రాజంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శాలువా వేసి సన్మానించి శుభాభినందనలు తెలియజేశారు. అనంతరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మోహన్ రెడ్డి క్లస్టర్ ఇంచార్జి దారపునేని దశరథ రామానాయుడు మాట్లాడుతూ కూటమి నాయకులకు కార్యకర్తలకు ఒంటిమిట్ట ప్రజలకు ప్రతి ఒక్కరికి కూటమి అభ్యర్థిని గెలిపించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీనివాసులు నాయుడు, మాజీ సర్పంచ్ మాజీ నిత్య పూజ కోన చైర్మన్ రాజేంద్రప్రసాద్ యాదవ్, భాకరాపేట సర్పంచ్ ప్రతినిధి ప్రతాప్ నాయుడు, ఉప సర్పంచ్ ప్రతినిది నరసింహారెడ్డి, మాధవరం హరిప్రసాద్ పాల్గొన్నారు.

## ముగిసిన శ్రావణ మాసం పూజలు

రామసముద్రం ఆగస్టు 16 ప్రభాతవార్త



రామసముద్రం మండలంలోని దిన్నిపల్లె సమీపంలో వెలసిన గెవితిమ్మరాయ స్వామి వారి ఆలయంలో శ్రావణ మాసం పూజలు శనివారం తో ముగిసాయి. ఈ సందర్భంగా నాల్గవ శనివారం ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. స్వామి దర్శనానికి ఆలయ ప్రధాన అర్చకులు కులశేఖర్ బటర్, అనిల్ స్వామి ఆర్చక బృందం ఉదయం ఆలయ శుద్ధి చేసి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి స్వామివారిని పలురకాల పుష్పాలతో అలంకరణ చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తులకోసం ఆలయ కమిటీ చైర్మన్ రఘుపతి రెడ్డి, ఉపాధ్యక్షులు మునిస్వామి, కార్యదర్శి ఎం. ఈశ్వర్, టి శ్రీనివాసులు ఉపసర్పంచ్ రమేష్, కనక కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. భక్తులు స్వామి వారిని దర్శించుకొని తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

## వైభవంగా శ్రీక్రిష్ణాష్టమి వేడుకలు

### ఆలయ కమిటీ సభ్యులచే భక్తులకు అన్నదానం

మదనపల్లె, ఆగస్టు 16 ప్రభాతవార్త :



అలంకరణలో స్వామివారు

పట్టణ సమీపంలోని అనపగుట్ట శ్రీవారినగర్ గోవర్ధన్‌గిరి శ్రీక్రిష్ణ ఆలయంలో శనివారం శ్రీక్రిష్ణాష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి. ఎమ్మెల్యే షాజహాన్‌బాషా వేడుకల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు వేడుకల్లో పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 5గంటలకు అభిషేకాలు, 9 గంటలకు కళ్యాణోత్సవం, 11గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు, 3గంటలకు వసంతోత్సవం, స్వామివారి ఊరేగింపు జరిగింది. వేలాది మంది భక్తులు శ్రీక్రిష్ణాష్టమి వేడుకల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, జనసేన రాయలసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరి, తంబళ్ళపల్లె మల్లయ్యకొండ మాజీ ఛైర్మెన్ కనుగొండ మద్దిరెడ్డి, కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతిలు క్రిష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్నారు. గతంలో ఎన్నడూ జరగని విధంగా గోవర్ధనగిరిలో శ్రీక్రిష్ణాష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి. మదనపల్లె డివిజన్‌లోని తంబళ్ళపల్లె, మదనపల్లె, పుంగనూరు, పీలేరు నియోజకవర్గాలతో పాటు అన్నమయ్య జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు తరలి వచ్చి శ్రీక్రిష్ణ ఆలయంలో స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. రాజకీయ పార్టీలకు అతీతంగా పలువురు నాయకులు, సర్పంచ్‌లు, మాజీ ప్రజాప్రతినిధులు క్రిష్ణాష్టమి వేడుకల్లో పాల్గొని పూజలు చేశారు. ఆలయకమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీక్రిష్ణాష్టమి ఉత్సవం వైభవంగా జరిగింది.

## హార్సిలీహిల్స్‌లో మంత్రిను కలిసిన ఎమ్మెల్యే

మదనపల్లె, ఆగస్టు 16 ప్రభాతవార్త :



మంత్రిని కలిసిన ఎమ్మెల్యే

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌ను ఎమ్మెల్యే షాజహాన్‌బాషా మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్‌కు విచ్చేసిన మంత్రిని శనివారం ఉదయం ఎమ్మెల్యే, తనయుడు జువైద్ అక్బరీలు కలిసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రితో కలసి ఎమ్మెల్యే, అనుచరులు అల్పాహారం చేశారు. అనంతరం నియోజకవర్గ అభివృద్ధి, ప్రజాసమస్యలపై ఎమ్మెల్యే మంత్రితో చర్చించినట్లు అనుచర వర్గాలు తెలిపారు. త్వరలోనే మదనపల్లె నియోజకవర్గ పర్యటనకు విచ్చేయాల్సిందిగా మంత్రిని కోరినట్లు తెలిపారు. ఎమ్మెల్యేతో పాటు బిజెపి నాయకులు గుత్తా హరిక్రిష్ణ, ఆకులోల్ల పల్లె సురేంద్రరెడ్డి, నారాయణస్వామిరెడ్డి, భగవాన్, టిడిపి నాయకులు జేసిబి వేణు, జేసిబి మధు, నవీన్‌చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వరద శ్రేయస్సు కోసం ప్రత్యేక పూజలు, అన్నదానం





ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 16 ప్రభాతవార్త:

పాత బస్టాండ్ సమీపంలోని రిజిస్టర్ ఆఫీస్ పక్కన ఉన్న ఆంజనేయస్వామి దేవస్థానంలో ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి ఆరోగ్యం, శ్రేయస్సు కొరకై టిడిపి ఏడవ వార్డు ఇన్చార్జి, బీసీ సంఘం రాష్ట్ర సెక్రటరీ గుండ్లూరు రమణ ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ శ్రావణమాసంలో ఐదు శనివారాలు అన్నదానం నిర్వహిస్తున్నానని పెద్దాయన వరదరాజు రెడ్డి మరింత శ్రేయస్సుతో పని చేయాలని ఈ పూజలు అన్నదానాలు నిర్వహిస్తున్నానన్నారు. అనంతరం భక్తులకు, ప్రజలకు పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు రాజువారి వెంకటసుబ్బయ్య, కామనూరు సర్పంచ్ గౌస్, కసిరెడ్డి సంజీవరెడ్డి, శ్రీనివాసుల రెడ్డి, ఎన్జీవో సెక్రెటరీ రామసుబ్బయ్య,మల్లం లక్ష్మీనారాయణ, రాష్ట్ర బాసోపాధ్యాయ సంఘం అధ్యక్షుడు అంకాల కొండయ్య, మోహన్, అంజి, సుధాకర్, శేఖర్ రెడ్డి, ఆదెప్ప, గోకుల్ నగర్ మోహన్, శంకర్ రెడ్డి, మండి బ్రహ్మం పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి.




మైదుకూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త:

భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ) నియోజకవర్గ కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో నాగ సుబ్బారెడ్డి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ) 28వ రాష్ట్ర మహాసభలు ఆగస్టు 23, 24, 25 తేదీలలో ఒంగోలు నగరంలో జరుగుతున్నాయని, ఈ మహాసభకు మైదుకూరు నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు, కార్మికులు, కర్షకులు తరలివచ్చి జయప్రదం చేయాలని, 23వ తేదీ సాయంత్రం 4 గంటలకు వేలాది మందితో మహా ప్రదర్శన, అనంతరం బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు, 24, 25 తేదీలలో ప్రతినిధుల సభ జరుగుతుందని ఈ సభలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా, కార్మిక, రైతాంగ, ఉద్యోగ, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని వారు మాట్లాడారు. ఈ సమావేశంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్, సహాయ కార్యదర్శి ఎస్. షా వల్లి, ఎఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి ఏ. వి. శివరాం, బ్రహ్మంగారిమఠం మండల కార్యదర్శి పి. ప్రభాకర్, చాపాడు మండల కార్యదర్శి కె. రామాంజనేయులు, మైదుకూరు పట్టణ కార్యదర్శి డి. సుబ్బరాయుడు , దువ్వూరు మండల కన్వీనర్ జి. రవి, కార్యవర్గ సభ్యులు బి. పీరయ్య, ఎస్. నారాయణ, చేజర్ల రవి, ఎం. విజయలక్ష్మి, పి. వి. రమణమ్మ, ఎస్. బాలసుబ్బయ్య, కె. జయరాజు, బి. వి. బాలాజీ తదితరులు పాల్గొనడం జరిగింది. కార్యవర్గ సమావేశం అనంతరం సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని వాల్ పోస్టర్లను ( గోడ పత్రికలను) విడుదల చేయడం జరిగింది.

## దిగజారుడు రాజకీయాలు చేస్తున్న కూటమి ప్రభుత్వం

పీలేరు ఆగస్టు 16 ప్రభాతవార్త:

నియోజకవర్గంలోని కలికిరి మండల పట్టణకేంద్రంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నందు రాజమండ్రి సెంట్రల్ జైల్లో అక్రమ నిర్బంధంలో ఉన్న రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డికి అంతా మంచి జరగాలని, త్వరగా సచ్చీలుడుగా బయటకు రావాలని, ఎంతో భక్తి శ్రద్ధలతో, ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీ అయ్యప్ప స్వామి దీక్ష మాలను ధరించి నారు. శ్రీ అయ్యప్ప స్వామి చల్లని చూపుతో మనోధైర్యంగా, ఆయురారోగ్యాలతో పాటు కూటమి ప్రభుత్వం పెట్టిన తప్పుడు కేసులలో "నిర్దోషి"గా బయటకు వస్తారని పీలేరు నియోజకవర్గ, "సమాచార హక్కు చట్టం " అధ్యక్షులు మద్దిరాళ్ళ మల్లికార్జున వ్యాఖ్యానించారు. ఇది పూర్తిగా రాజకీయ దురుద్దేశంపూరిత చర్యగా ఆయన పేర్కొన్నారు. లేని లిక్కర్ స్కామ్ ను సృష్టించి, మద్యం కేసులో ఎలాంటి ఆధారాలు, సీజర్లు, సాక్షాలు లేకుండానే, నోటి మాటలతో ఇచ్చిన, స్టేట్మెంట్లు ఇప్పించి కేసులు నడుపుతున్నారన్నారు. ఇంకెంతకాలం ఈ కక్ష సాధింపు రాజకీయాలు, ఎల్లకాలం మీ ప్రభుత్వంమే అధికారంలో ఉంటుందా? ప్రభుత్వం మారదా? అప్పుడు మీ పరిస్థితి ఏమిటి? రేపు ప్రతి యాక్షన్ కి రియాక్షన్ ఉంటుందని, 20 29 లో వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు.



## బాధ్యతలు చేపట్టిన ఈశ్వర్ రెడ్డి

పులివెందుల, ఆగస్ట్ 16, ప్రభాత వార్త:



బాధ్యతలు స్వీకరిస్తున్న ఈశ్వర్ రెడ్డి

పులివెందుల మండలం యర్రబల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పెసిడెంట్‌గా ఇ. కొత్తపల్లె గ్రామానికి చెందిన చంటిమిరెడ్డి ఈశ్వరరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. చంటిమరెడ్డి ఈశ్వరరెడ్డి తెలుగుదేశం పార్టీలో స్థానిక సీనియర్ నాయకుడిగా రెండు సార్లు మండల కన్వీనర్ గా ఇ .కొత్తపల్లికి సర్పంచిగా పని చేశారు. ఈ సందర్భంగా ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నాపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకోవ డానికి నా శక్తి మేరకు కృషి చేస్తానని గ్రామాలలో ఉండే రైతులకు అందుబాటులో వుంటూ మీరు చూపించిన మార్గదర్శికతను అనుసరిస్తూ యర్రబల్లి సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తాననీ, నన్ను ప్రెసిడెంట్ చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు నియోజక ఇంచార్జీ మారెడ్డి రవీంద్రననాథరెడ్డికి స్థానిక మండల నాయకులకు ప్రతి ఒక్కరికి నా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ మా గ్రామాల ప్రజలకు కార్యకర్తలకు అందుబాటులో వుంటూ తెలుగుదేశం పార్టీని ఇంకా బలోపేతం చేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలను తెలుగు దేశం పార్టీ కైవసం చేసుకోవడానికి కృషి చేస్తానన్నారు.

## మాజీ ప్రధాని వాజపేయికి ఘన నివాళి..

కడప కార్పొరేషన్ ఆగస్టు 16 ప్రభాతవార్త:

మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి సందర్భంగా కడప నగరం ఎన్జీవో కాలనీలో వాజపేయ్ సర్కిల్ లో అటల్ బిహారీ వాజపేయి విగ్రహానికి బీజేపీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా మాజీ అధ్యక్షులు పుప్పాల శ్రీనాధ్ రెడ్డి, బీజేపీ నాయకులు కందుల మురళి మోహన్ రెడ్డి, బత్తల పవన్ కుమార్ లు మాట్లాడుతూ గత అటల్ బిహారీ వాజపేయి పాలను గుర్తు చేసుకున్నారు. అను పరీక్షలు నిర్వహించారని చెప్పారు. ఆయన హయాంలోనే కార్గిల్ విజయం పొందినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ నాయుడు, గోసుల శ్రీనివాసుల రెడ్డి, చాగలమర్రి ఓబులేసు, పవన్, సురేంద్ర,శివ నాయక్, లక్ష్మణ్ రావు, రమణ రెడ్డి, ప్రభు కుమార్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అబ్రాడ్ విద్యపై అవగాహన కార్యక్రమం

ఎడ్యుకేషన్ ఆగస్టు 16 ప్రభాతవార్త :

నిహార్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో, వోక్స్ ఓవర్సీస్ సౌజన్యంతో, కడప జిల్లా కోర్టు ఎదురుగా ఉన్న నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ ప్రాంగణంలో రేపు అనగా 17వ తేదీ ఉదయం 10 గంటలకు విదేశీ విద్యపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం జరగనుంది. అమెరికా, రష్యా, జార్జియా, ఫిలిప్పైన్స్, ఇటలీ, కజకిస్తాన్, ఉజ్బెకిస్తాన్, ఆర్మేనియా, యుకె, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ వంటి దేశాల్లో ఎంబిబిఎస్, ఇంజినీరింగ్, మేనేజ్మెంట్, హెల్త్‌కేర్, హోటల్ మేనేజ్మెంట్, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ తదితర కోర్సులపై నిపుణులు పూర్తి వివరాలు అందిస్తారు తక్కువ ఖర్చుతో అధిక నాణ్యత విద్యను అందించే విశ్వవిద్యాలయాల్లో ప్రవేశం పొందే విధానం, స్కాలర్‌షిప్ అవకాశాలు, వీసా ప్రాసెస్, కోర్సు ఎంపిక వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చించబడుతుంది. విదేశీ చదువుపై ఆసక్తి ఉన్న విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ కార్యక్రమానికి తప్పకుండా హాజరై, తమ భవిష్యత్ విద్యా ప్రణాళికలను సుస్పష్టంగా రూపొందించుకోవాలని సూచించారు."ఈ కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుంది. ముందస్తు నమోదు కోసం: 7702172568 నంబర్‌కి సంప్రదించవచ్చు.

## ఛలో ఢిల్లీకి బయలుదేరిన బిసి నాయకులు

బద్వేల్ అర్బన్, ఆగస్టు 16, ప్రభాతవార్త



ఈ నెల 18,19 వ తేదీల్లో బి.సి ల న్యాయమైన హక్కుల సాధన కొరకు జాతీయ బి.సి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు,రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య పిలుపు మేరకు,రాష్ట్ర అధ్యక్షులు వై.నాగేశ్వరరావు, రాష్ట్ర ఇన్చార్జి వై.నూకానమ్మల ఆధ్వర్యాన కడప జిల్లా బద్వేలు నియోజకవర్గం నుండి 10 మంది ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ముందుగా బద్వేలు పట్టణంలో వున్న మహాత్మ జ్యోతిరావ్ ఫూలే, సావిత్రబాయి ఫూలే విగ్రహాలకు మరియు బి.సి ఉద్యమ నాయకులు సర్దార్ గౌతు లచ్చన్న జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నెల్లూరు బయలుదేరారు. రాష్ట్ర ప్రచార కార్యదర్శి బద్వేలు గురుమూర్తి జిల్లా వర్కింగ్ అధ్యక్షులు యు.వి రమణ యాదవ్,జిల్లా సంయుక్త కార్యదర్శి యస్.యన్ సుబ్బరాయుడు ఆధ్వర్యాన బద్వేలు పట్టణ అభివృద్ధి సొసైటి ఉపాధ్యక్షులు గనుమంతు రాజేష్ డిల్లీ వెల్లువారికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అభివృద్ధి సొసైటీ అధ్యక్షులు నానబాల వెంకటేశ్వర్లు, బి.సి సంఘం నాయకులు బాలగురన్న, బద్వేలు బాలయ్య, రాజగోపాల్, జయరామిరెడ్డి, చవ్వా సుబ్బారెడ్డి, ఆవాజ్ కమిటి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ అన్వర్ బాషా, బి.సి ఉద్యోగ సంఘం నాయకులు ప్రభలవీటి వెంకటరమణ తదితరులు హాజరై వీడ్కోలు పలికారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

కలికిరి, ఆగస్టు 16, ప్రభాతవార్త:



మండలంలోని గుట్టపాలెం పంచాయతీ వాడవాండ్లపల్లి సమీపంలోని కృష్ణాపురంలో నూతనంగా నిర్మించిన శ్రీకృష్ణాలయంలో శనివారం వాడవాండ్లపల్లె, బర్నేపల్లి యాదవ సోదర ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టడంతో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి.

## ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం



రామసముద్రం ఆగస్ట్ 16 ప్రభాతవార్త

రామసముద్రం మండలం, దిన్నిపల్లి సమీపంలోని గెవి తిమ్మరాయ మోరు వద్ద వెలిసిన వీరమంగమ్మ ఆలయం వద్ద శ్రావణ మాసం నాలుగువ శని వారం సందర్భంగా వీర మంగమ్మకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వీరమంగమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయ్ కుమార్ రాజు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఉగాది పండుగ రోజున అమ్మవారికి ఒక్క పొద్దున వచ్చి అమ్మ వారికి బట్టలు పెట్టి మొక్కలు చెల్లించుకుంటామన్నారు. 4వ శనివారం అమ్మవారి ఆలయానికి ఆవణి విజయ్ కుటుంబ సభ్యులు ఉదయం వచ్చి తలిగన్నం (పొంగల్ )నైవేద్యం సమర్పించడం జరుగుతుందన్నారు. అమ్మవారికి నూతన వస్త్రాలు, వడిబాలు కట్టి ప్రసాదాలతో అమ్మవారికి మొక్కలు చెల్లించుకున్నట్లు తెలిపారు. వీరమంగమ్మ పేరున భక్తులకు ఆవణి విజయ్ కుమార్ రాజు కుమారుడు యస్వంత్ భారీ స్థాయిలో అన్నదానం నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులైన అక్క, చెల్లమ్మ లకు పసుపు, కుంకుమ చీరలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నా శాంతమ్మ,లక్ష్మి దేవి,సుజాత, లలిత, పుష్పలత, బాబు, రాధ,,వల్లాల జ్యోతి, వేణుగోపాల్ రాజు,వల్లాల విశ్వనాథ్ రాజు, వల్లాల లావణ్య, వల్లాలరెడ్డి శేఖర్,వల్లాల దర్శన్, వల్లాల ప్రత్యూష్ రాజు, వల్లాల యస్వంత్ రాజు, వల్లాల శ్రేష్ఠ,వల్లాలదీపక్, రాహుల్, రాగశ్రీ, లక్ష్మి ప్రియా, కీర్తన,వైభవ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆదమరిస్తే అంతే...!

చాపాడు. ఆగస్టు 16. ప్రభాతవార్త :



అల్లాడుపల్లె సమీపంలోని సీతా రామపురం వద్ద గల కుందూనది లోలెవెల్ వంతెనకుఇరువైపులా ఉన్న రక్షణ స్తంభాలు శిధిలావస్థకు చేరడం మరికొన్ని పూర్తిగా విరిగిపోవడంతో వంతెన పై ప్రయాణం ప్రమాదకరంగా మారింది. చాపాడు నుండి ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అల్లాడుపల్లె వీరభద్ర స్వామి దేవస్థానంతోపాటు, అల్లాడుపల్లి, శ్రీరాములపేట, చిన్నగురువలూరు గ్రామాలకు ఈ మార్గం ద్వారా ప్రయాణిస్తుంటారు. అదేవిధంగా సీతారాంపురం నుండి ప్రతినిత్యం రైతులు, వ్యవసాయ కూలీలు పొలాల్లోకి వెళ్లాలంటే కుందు వంతెన దాటాల్సిందే, గత వారం రోజుల నుండి ఎడతెరిపిలేని వర్షాలతో కుందునది ఉధృతంగా ప్రవహిస్తుంది. గతంలో వంతెనపై ఉన్న స్లాబ్ కూలడం తో మరమ్మతులు చేశారు. ఏది ఏమైనా రానున్నది వర్షాకాలం వరదల కాలం కావున ప్రమాదాలు జరగక ముందే అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

- నాలుగో శ్రావణ మాస శనివార వారోత్సవం

గాలివీడు, ఆగస్టు 16(ప్రభాతవార్త):



మండలంలని కృష్ణాష్టమి శ్రావణమాస నాలుగవవ శనివారాన్ని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. గాలివీడు పంచాయతీ అరవీటివాండ్లపల్లెలో ఉన్న శ్రీకృష్ణ ఆలయంలో వేదపండితులు నాగఫణికిశోర్‌శర్మ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు. కొంత మంది ప్రజలు చిన్నపిల్లలకు కృష్ణుని వేషధారణలతో అలంకరించారు. అలాగే శ్రావణ మాసాలలో నాల్గవ శనివారం రోజున పురస్కరించుకుని మండల కేంద్రంలోని పెద్దూరు బ్రాహ్మణవీధి శ్రీ వేంకటేశ్వరాలయం, అరవీడు ఆంజనేయస్వామి ఆలయం, గేటు శ్రీ కోదండ రామాలయంలో పూజలు నిర్వహించారు. గండిమడుగులో భక్తులు స్నానం చేసి ఒడ్డున ఉన్న అంజన్నకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ గ్రామాల్లోని ఆంజనేయ స్వామిని ప్రత్యేకంగా అలంకరించి పూజలను నిర్వహించి దర్శనం చేసుకున్నారు. అన్ని ఆలయాల యందు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. నూలివీడు పంచాయతీ దేవరకొండపైన వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఉత్సవాన్ని నిర్వాహకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. కొండపైన వెలసిన స్వామి వారిని దర్శించుకోవడానికి చుట్టుపక్కల గ్రామాలైన కొర్లకుంట, పందికుంట, తలముడిపి, నూలివీడు, బోరెడ్డిగారిపల్లె, పూలికుంట, సీసీ పల్లి నుంచి అత్యధికంగా ప్రజలు తరలిరావడం జరిగింది. భక్తాదులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేశారు. ప్రతి ఏటా నాల్గవ శనివారం దేవరకొండపైన లక్ష్మీ నరసింహస్వామి వేడుకను నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది.

## వైభవంగా నాల్గవ శ్రావణ శనివారం పూజలు

శ్రీ నరసింహాస్వామిని దర్శించుకొన్న భక్తులు

మదనపల్లె, ఆగస్టు 16 ప్రభాతవార్త :



నరసింహాస్వామి

పట్టణ సమీపంలోని అనపగుట్ట శ్రీవారినగర్‌లో వెలసియున్న శ్రీ అభయ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో నాల్గవ శ్రావణ శనివారం పూజలు వైభవంగా జరిగాయి. స్వస్థిశ్రీ విశ్వావసు నామ సంవత్సర శ్రావణ బహుళ అష్టమి శనివారం, శ్రీక్రిష్ణ జన్మాష్టమి సందర్భంగా శ్రీ అభయ లక్ష్మీ నరసింహస్వామికి, అమ్మవారికి విశేష అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు, ప్రధాన అర్చకులు రమేష్‌స్వామి, ఛైర్మెన్ దయ్యాల మల్‌రెడ్డిల ఆధ్వర్యంలో శ్రావణ నాల్గవ శనివారం పూజలు ఘనంగా జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఉదయం, రాత్రి వేళల్లో భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకొన్నారు. అదే విధంగా శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో నాల్గవ శ్రావణ శనివారం పూజలు వైభవంగా జరిగాయి. శ్రావణ మాసం సందర్భంగా బసినికొండలోని శ్రీ వేంకటేశ్వరస్వామిని పలువురు దర్శించుకొన్నారు. పట్టణంలోని పలువురు బసినికొండపైకెక్కి స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## కబడ్డీ పోటీల బహుమతుల పంపిణీ

ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 16, ప్రభాతవార్త :

ఇన్నర్ విల్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ఎద్దుల వెంకట సుబ్బమ్మ బాలికల హైస్కూల్ లో కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన బాలికలకు ఇన్నర్ వీల్ ప్రెసిడెంట్ భారతి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా భారతి మాట్లాడుతూ 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా బాలికలలో నైపుణ్యత పెంపొందించేందుకు ఇటువంటి పోటీలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. బాలికలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని చదువుతో పాటు క్రీడా ఆసక్తి పెంపొందించుకోవాలని కోరారు. భవిష్యత్తులో ఇన్నర్ క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రీతి, మణికృప, మణిశయన, ఉషా, రాజ్యలక్ష్మి, అనురాధ, కళ్యాణి, జ్యోతి, సునంద, తదితరులు పాల్గొన్నారు.




## వైభవంగా ఆడికృత్రిక మహోత్సవం

పూజలకు హాజరైన ఎమ్మెల్యే



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

మదనపల్లె, ఆగస్టు 16 ప్రభాతవార్త :

పట్టణ సమీపంలోని నిమ్మనపల్లె రోడ్డు వశిష్టస్కూల్ వద్ద ఉన్న శ్రీ వల్లిదేవసేన సమేత సుబ్రహ్మణ్యం స్వామి ఆలయంలో శనివారం ఆడికృత్రిక మహోత్సవం వైభవంగా జరిగింది. ఆలయ ధర్మకర్తలు రాచపల్లి అనురాధ, సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఆడికృత్రిక మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పూజలకు విచ్చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తులు కావళ్ళు మోసి మొక్కులు తీర్చుకొన్నారు. 15న సాయంత్రం శుక్రవారం గణపతిహోమం, నవగ్రహ శాంతి వైభవంగా జరిగింది. ఆడికృత్రిక సందర్భంగా లక్ష్మీహోమం, సంతానవేణుగోపాలస్వామి హోమం, స్వామివారికి అభిషేకం జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. రెండు రోజులు పాటు ఆలయంలో స్వామివారికి వైభవంగా పూజలు నిర్వహించారు. పూజలకు విచ్చేసిన భక్తులకు అల్పాహారం అందజేశారు. రాజకీయ పార్టీలకు అతీతంగా మదనపల్లె, తంబళ్ళపల్లె, పీలేరు, పుంగనూరు నియోజకవర్గాలకు చెందిన పలువురు నాయకులు, భక్తులు సుబ్రహ్మణ్యం స్వామిని దర్శించుకొని పూజలు చేశారు.

## స్వేచ్ఛ స్వాతంత్రాలపై వ్యాఖ్యలు చేసే అర్హత వైసిపికి లేదు

టిడిపి మాజీ ఇంచార్జి డాక్టర్ జి.వి ప్రవీణ్ కుమార్ రెడ్డి

ప్రొద్దుటూరు, ఆగష్టు 16, ప్రభాతవార్త



ప్రజలకు స్వేచ్ఛ స్వాతంత్రాలపై మాట్లాడే అర్హత వైసిపి నాయకులకు లేదని టిడిపి మాజీ ఇంచార్జి డాక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం టిబి రోడ్డు లోని తన కార్యాలయంలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య బద్ధంగా జరిగిన ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా ఓట్లు వేశారని అందుకే టిడిపి గెలవగలిగిందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో 11 సీట్లు వచ్చిన వైసీపీకి పులివెందుల జడ్పిటిసి ఎన్నికల్లో కూడా 11 శాతమే ఓటు వేశారన్నారు. ప్రజలు ఎందుకు ఓట్లు వేయలేదో వైసిపి వారు ఇంతవరకు ఆత్మ పరిశీలన చేసుకోలేకపోవడం దురదృష్టకరమన్నారు. 2029 లో వైసిపి ప్రభుత్వం వస్తే పోలీసుల ఉద్యోగాల నుండి తొలగించి పోస్ట్ మ్యాన్ లుగా డ్యూటీలు చేయిస్తామని చెప్పడం పై ఆయన మండిపడ్డారు. పోలీసులను ఈ విధంగా మాట్లాడడం రాచమల్లుకే చెల్లిందన్నారు. గత మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి టిడిపి అభ్యర్థి ఇంటిని దగ్గర పోలీసులతో ముట్టడించి రాచమల్లు చేసిన అరాచకాలు గుర్తు లేవా అని ప్రశ్నించారు. మళ్లీ ఇప్పుడు అంబేద్కర్ రాజ్యాంగం, గాంధీ మహాత్ముని అహింస గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. అసలు రాజ్యాంగం గురించి మాట్లాడే అర్హత రాచమల్లుకు లేదన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఒక సర్కిల్ ఇన్స్పెక్టర్ పోస్టింగ్ కావాలంటే పది లక్షల డబ్బులు డిమాండ్ చేసిన ఘనుడురాచమల్లు అన్నారు. తనను అక్రమంగా అరెస్టు చేసినప్పుడు సీఐ ఇబ్రహీంతో రాత్రి రెండు గంటల వరకు మాట్లాడాల్సిన అవసరం ఏమొచ్చిందన్నారు. పులివెందుల నుండి కడపకు వెళుతున్న బీటెక్ రవిని హింసించిన సంగతిని గుర్తు చేశారు. అంగళ్ళ కేసులో హైదరాబాదులో ఉన్న శ్రీనివాసులు రెడ్డిని అరెస్టు చేసినప్పుడు ఏమైంది మీ రాజ్యాంగం అన్నారు. ప్రొద్దుటూరులో పోలీసులు తొత్తులుగా ఉంచుకొని చేసిన పంచాయతీలు, అరాచకాలు టిడిపి వారిని హింసించిన రోజులు మర్చిపోయి ఇప్పుడు రాజ్యాంగం గురించి మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి లోకేష్ ను ఇష్టానుసారంగా మాట్లాడటం మానుకోవాలని సూచించారు. లేని పక్షంలో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## శ్రావణమాస పూజాభిషేకాలు

గోపవరం ఆగస్టు. 16. ప్రభాతవార్త



శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రావణమాస పూజాభిషేకాలు బద్వేల్ నియోజకవర్గంలోని గోపవరం మండలం వల్లేరవారి పల్లె గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామికి శ్రావణ మాస పూజాభిషేకాలను అంగరంగ వైభవంగా శనివారం నిర్వహించడం జరిగింది, స్వామి వారికి వెండి ఆభరణాలతో, పలు రకాల పుష్పలాతో ప్రత్యేక అలంకరణ కార్యక్రమాన్ని చేశారు,ప్రత్యేక అలంకరణలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని భక్తులు కన్నుల పండుగ దర్శించుకున్నారు,అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ 23 తేదీన శ్రావణ అమావాస్య సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజభిషేకాలు అలాగే శాఖంబరి అలాకారం లో స్వామి దర్శనం లో ఉంటారు అన్ని ఈ అలంకరణలో ఉన్న స్వామివారిని దర్శించుకోవడం వల్ల పూర్వజన్మ పాపకర్మలు పిత్రు శాపదోషాలు,అనారోగ్య సమస్యలు,తొలగిపోయి మనశ్శాంతి ఉంటుంది అని అలాగే అమావాస్య కంకణము,తాంబులం అందిస్తామన్నారు, అమావాస్య శ్రావణమాసంలో శనివారం అత్యధిక బలము అన్ని అమావాస్య కి నరసింహ స్వామి ని పూజించడం వలన ధన ప్రాప్తి, ఋణ విముక్తి, కళ్యాణం,సంతానం ప్రాప్తి కలుగుతుందన్నారు,శ్రీ లక్ష్మీనరసింహస్వామి కుటుంబ సభ్యులు ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

ప్రొద్దుటూరు ఆగస్టు 16 ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని వసంతపేటలో వెలసిన సాయి బాబా దేవాలయంలో శనివారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి పూజలలో పాల్గొన్న భక్తులకు అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించారు. శ్రీ కృష్ణాష్టమి పర్వదిన సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు స్వామివారికి వివిధ రకాల పూల తో ప్రత్యేక అలంకరణ చేయడం విశేషం.

## వెంకటేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు..

సుండుపల్లె, ఆగస్టు 16, ప్రభావతవార్త:



మండల పరిధిలోని ఆరోగ్య పురం లో వెలిసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణమాస నాలుగో వారం శుభ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకము పూల అలంకరణ మరియు వస్త్రం పరికబండ బిడికిలో నివాసం ఉన్న శ్రీమతి శ్రీ లక్ష్మమ్మ శ్రీరాం నాయక్ కుమారుడు దేవేంద్ర నాయక్ సుమలత కుటుంబ సభ్యులు చేయించారని, భక్తులకి తీర్థప్రసాదాలు ఇవ్వడం జరిగినది అర్చక స్వామి అమృనాయక్ తెలియజేశారు.

## హరే కృష్ణ ... హరే రామ... హరే కృష్ణ

ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

పులివెందుల, ఆగస్ట్ 16, ప్రభాత వార్త :



హరే కృష్ణ ... హరే రామ... కృష్ణ కృష్ణ హరే అంటూ భక్తుల నామ స్మరణలతో మైమరచి పోయారు.పులివెందుల పట్టణంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక భాకరాపురం సమీపంలో ఉన్న శ్రీకృష్ణ ఆలయంలో ఉదయం విశేష అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీకృష్ణుని ముగ్ధమోహన రూపంగా వివిధ రకాల పూలతో అలంకరించారు. జయ కృష్ణా ముకుందామురారి అంటూ భక్తిపారవశ్యంతో ఆరాధించారు. ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీకృష్ణ పరమాత్మ కల్యాణోత్స వాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో మహిళల కోలాటం ప్రత్యేకంగా ఆకట్టుకుంది. అనంతరం ప్రాకారోత్స వం, విశేష నక్షత్ర హరతి, ఏకాంత సేవ కార్యక్రమాలు ఆలయ అర్చకులు నిర్వహించారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అలాగే పట్టణంలోని శ్రీవేంకటరమణుడి ఆలయం, అమ్మవారిశాల, గీతామందిరంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీకృష్ణుడు సత్యభామ, గోపికల వేషధారణలో చిన్నారులు అలరించారు.

**శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న బీటెక్ రవి దంపతులు..**

పులివెందుల పట్టణంలోని శ్రీకృష్ణ ఆలయం నందు నియోజక వర్గ టీడీపీ ఇంచార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి ఆయన సతీమణి జడ్పీటీసీ లతా రెడ్డిలు ,కుమారుడు డాక్టర్ రామిరెడ్డి కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్నారు. ఆలయ పాలక వర్గం ధరణి రమణ ఆలయ అర్చకులు పూర్ణ కుంబంతో మంగళ వాయిద్యాలతో బీటెక్ రవి దంపతులను ఆహ్వానించారు. శ్రీకృష్ణ స్వామినీ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వారికి తీర్థ ప్రసాదాలు అందించారు.



శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న బీటెక్ రవి దంపతులు

## త్రైతే సిద్ధాంతం ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం



జమ్మలమడుగు, ఆగస్టు 16, ప్రభాతవార్త:

శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోదానంద యోగీశ్వరుల స్వామి దివ్య ఆశీస్సులతో శనివారం ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక త్రైత సిద్ధాంతం జమ్మలమడుగు శాఖ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చేనేత విభాగం రాష్ట్ర బీసీ ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి, లాయర్ సూర్య పెద్దిరాజు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమానికి అతిథిగా రావడం మా అదృష్టమన్నారు. ప్రతి రోజు దైవ జ్ఞానం తెలుసుకుంటూ ప్రతి సంవత్సరం ఇటువంటి కార్యక్రమాలకు మేము కూడా చేయడానికి ముందుకు వస్తామన్నారు. అనంతరం ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక సభ్యులు మాట్లాడుతూ ఆదివారం పూజా కార్యక్రమాల జరుగుతాయని అనంతరం భోజనం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం జమ్మలమడుగు పురవీధుల్లో తేరు ఊరేగింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు పుర ప్రజలు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## వైభవంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు.





చిట్వేలి, ఆగస్టు 16, ప్రభాతవార్త:

భగవంతుడు శ్రీకృష్ణుని జన్మాష్టమి కృష్ణాష్టమి వేడుకలను శనివారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు.చిల్లావాండ్ల పల్లెలోని శ్రీకృష్ణుని ఆలయంలో అర్చకులు స్వామి వారికి ప్రత్యేక అలంకారం,పూజలు నిర్వహించారు. గ్రామస్తులు ఐక్యతగా సాయంత్రం రుక్మిణి సత్యభామతో స్వామి వారికి కళ్యాణం నిర్వహించారు.అన్నదానంతో పాటు కోలాటం, చెక్కభజన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. స్థానిక శ్రీ సోమేశ్వర స్వామి ఆలయంలో సుబ్రహ్మణ్యం స్వామి వారికి, దేవేరీలు వల్లి,దేవసేన లకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తల్లిదండ్రులు తమ చిన్నపిల్లలకు గోపికృష్ణ వేషధారణతో ముస్తాబు చేసి భగవంతుడే తమ ఇంటికి వచ్చినట్లు మురిసిపోయారు. పెద్దవారు పిల్లలకు దీర్ఘాయుష్మాన్ భవ అను దీవెనలను అందించారు.

## జూనియర్ కాలేజీలో కృష్ణాష్టమి వేడుకలు

వేంపల్లి: ఆగస్టు 16(ప్రభాత వార్త):

వేంపల్లెలోని నారాయణ జూనియర్ కాలేజీ స్కూల్ నందు శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించామని కరెస్పాండంట్ నారాయణ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా వేంపల్లెలోనారాయణ స్కూల్ లో శ్రీకృష్ణుడిని సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు.అలాగే లక్ష్మీ నారాయణలను అలంకరించారు.ఈ సందర్భంగా కరెస్పాండంట్ మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో శ్రీకృష్ణ జయంతిని వ్రతంగా ఆచరిస్తే గోదానం చేసిన ఫలితం, కురుక్షేత్రంలో సువర్ణదానం చేసిన ఫలితం దక్కుతుందని బ్రహ్మాండ పురాణం చెప్పిందని తెలిపారు. కలియుగంలో కల్మషాల్ని హరించి, పుణ్యాల్ని ప్రసాదించే పర్వదినం ఇదని కూడా వివరించిందన్నారు. దుష్టశిక్షణ,శిష్ట రక్షణ అన్న గీతోపదేశంతో మానవాళికి దిశనిర్దేశం చేశారన్నారు. సహజ రాజయోగంతో సహజంగా రాజులయ్యేటువంటి యోగం లభిస్తుందన్నారు.అలాగే ఆరోగ్యము, ఐశ్వర్యము, సంతోషము, సుఖములతో శాంతిమయ జీవితం లభిస్తుందన్నారు..



## స్త్రీ శక్తి అమలుతో మహిళల్లో ఆనందం.



ఉచిత బస్సు ను ప్రారంభిస్తున్న కూటమి నాయకులు.

చిట్వేలి, ఆగస్టు 16, ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా "స్త్రీ శక్తి" ని అమలుతో మహిళలు ఆనందం వ్యక్తపరుస్తున్నారని కూటమి నాయకులు కాకర్ల లారీ సుబ్బరాయుడు,బాలు రామాంజనేయులు నాయుడు,యువ నాయకులు కాకర్ల నాగార్జున, న్యాయవాది నాయిని బాలాజీలు అన్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఈ కార్యక్రమాన్ని బస్ స్టేషన్ ప్రాంగణంలో శుక్రవారం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏడాదికి 1962 కోట్లతో అమలు చేస్తున్న "స్త్రీశక్తి పథకం" 2.62 కోట్ల మందికి లబ్ధి చేకూరుతుందన్నారు. మహిళలు,బాలికలు, ట్రాన్స్ జెండర్లకు సైతం ఈ సేవలు ఉచితమన్నారు. పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, మెట్రో ఎక్స్ప్రెస్, సిటీ ఆర్డినరీ ఎక్స్ప్రెస్ వంటి 5 రకాల ఆర్టీసీ బస్సుల్లో గుర్తింపు కార్డు చూపించి జీరో ఫెయిర్ టికెట్ అడిగితే చాలని, ఎలాంటి చార్జీలు లేకుండా రాష్ట్రమంతా ఉచితంగా ప్రయాణం చేయవచ్చని తెలిపారు.పెద్ద ఎత్తున సేవను ఉపయోగించుకున్న మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో మన్నూరు సుదీర్ రెడ్డి,వెంకటేష్ రాజు,శంకర్ రాజు, చక్రవర్తుల సుబ్బరాజు, మోసాటి సుబ్రహ్మణ్యం,మెకానిక్ చంద్రమౌళి, ఏదోటి శివశంకర్, మన్నూరు వెంకటేశ్వర్లు,పగడాల వెంకటేష్, తుంగా దినేష్, కాకర్ల నాగార్జున, దేరంగుల వెంకటేష్, రాయన సుబ్బారాయుడు, న్యాయవాది శివ, మాచిన సుబ్బరామయ్య మరియు పెద్ద ఎత్తున మహిళలు పాల్గున్నారు.

## వెల్లాలలో శ్రావణమాస శోభ



రాజుపాలెం, ఆగస్టు 16, ప్రభాతవార్త:

మండల పరిధిలోని వెల్లాల పుణ్యక్షేత్రంలో శనివారం పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు ప్రత్యేక పూజలతో శ్రావణమాసం శోభ సంతరించుకున్నది. శ్రీ సంజీవరాయ స్వామి, శ్రీ చెన్నకేశవ స్వామి, భీమలింగేశ్వర స్వామి ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించుటకు భక్తులు బారులు తీరారు. భక్తుల సౌకర్యార్థం ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయ అభివృద్ధికి భక్తులు పలువురు పెద్ద మొత్తంలో విరాళాలను దేవాదాయ శాఖ ఈవో వెంకటరమణ, ఉత్సవ కమిటీ చైర్మన్ జి.ఎల్ నారాయణరెడ్డి లకు అందజేశారు. గోపల్లె గ్రామానికి చెందిన సుంకు గారి విశ్వనాథరెడ్డి, నంద్యాల గ్రామానికి చెందిన తండూరి సాంబమూర్తి ఒక్కొక్కరు రూ.1లక్ష చొప్పున ఇవ్వగా, కొమరోలు గ్రామానికి చెందిన దస్తగిరి భార్య సుబ్బమ్మ 50 వేల రూపాయలు, గోపల్లె గ్రామానికి చెందిన దుద్దేల ఆది నారాయణ రెడ్డి, గంగిరెడ్డి రామకృష్ణారెడ్డిలు ఒక్కొక్కరు 25 వేల రూపాయలు చొప్పున స్వామివారికి విరాళంగా అందజేశారు. దీంతోపాటు పెద్ద పసుపుల గ్రామానికి చెందిన తల్లపురెడ్డి కిషోర్ రెడ్డి ఇత్తడి లోహంతో తయారుచేసిన స్వామివారి శంకు చక్రములు తిరునామములు స్వామివారికి అందజేశారు. శ్రావణమాసం శనివారం పురస్కరించుకొని మూలవిరాట్ శ్రీ చెన్నకేశవ స్వామి శ్రీదేవి, భూదేవి సమేతంగా మాడవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు భజనలు, కీర్తనలు ఆలపిస్తూ భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు.

## ఎడతెరపి లేని వర్షాలు... రైతులకు ఇబ్బందులు

దువ్వూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త:

మండల పరిధిలో గత వారం రోజులుగా వాతావరణ పరిస్థితుల వల్ల అలాగే అల్పపీడనం వల్ల ఎడతెరపి లేని వర్షాలు కురవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుతం గొట్టపు బావుల కింద పసుపు, ఉల్లి, మినుము వంటి పంటలను సాగు చేశారు. ఈ వర్షాల వల్ల మినుము, ఉల్లి పంటలు దెబ్బ తింటున్నాయి. ఎడతెరపి లేకుండా వర్షాలు రావడంతో రైతులు వ్యవసాయ పనులు చేసుకోలేక పోతున్నారు. అలాగే కేసీ కాలువ కింద వరి నారుమళ్లు సాగు చేసుకుంటుండగా వర్షాలతో నారుమళ్లు సక్రమంగా ఎదుగుదల రావడంలేదని రైతులు వాపోతున్నారు. ప్రస్తుతం వారం రోజుల్లో వరి నాట్లు వేసేందుకు సిద్ధం అవుతుండగా వర్షాలు వదలకుండా ఉండటంతో అవస్థలు పడుతున్నారు. అలాగే మధిరేపల్లె, నీలాపురం, చల్లబసాయిపల్లె, చిన్న సింగన పల్లె గ్రామంలో ఎక్కువ విస్తీర్ణంలో కెసి ఉల్లి పంటను సాగు చేస్తారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్నందున కేసి ఉల్లి పంటను సాగు చేసుకోలేక పోతున్నామని రైతులు తెలిపారు. ప్రస్తుతం రాజోలి వద్ద కుందు నదిలో 12825 క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉన్నట్లు కేసీ అధికారులు తెలిపారు. మండలంలో శుక్రవారం రాత్రి 32.5 మిల్లి మీటర్ల వర్షపాతం నమోదయింది.

## 15 సచివాలయాల్లో 287 పింఛన్లు కోత

దువ్వూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త:

మండల పరిధిలోని 15గ్రామ సచివాలయాల పరిధిలో 287 మంది పింఛన్లు ప్రభుత్వం తొలగించినట్లు ఎంపీడీఓ రామకృష్ణ తెలిపారు. గత 3 నెలలుగా దివ్యాంగ పింఛన్లు పొందుతున్న వారిని ప్రభుత్వం వివిధ ఆసుపత్రులకు కేటాయించి వారికి పరీక్షలు నిర్వహించింది. ఈ క్రమంలో భాగంగా దివ్యాంగులకు 40 శాతం తక్కువగా ఉన్న వాటి పింఛన్లను ప్రభుత్వం తొలగించిందని అన్నారు. ఈ క్రమంలో భాగంగా అన్నపుసాత్ర పల్లెలో 17, చిన్న సింగన పల్లెలో 42, చింతకుంట పంచాయితీలో 32, దువ్వూరు పంచాయితీలో 44, గుడిపాడులో 24, ఇడమడకలో 15, కానగూడూరులో 14, కృష్ణం పల్లెలో 11, నీలాపురంలో 16, పెద్ద జొన్నవరంలో 14, చల్లబసాయి పల్లె లో 5, ఎర్రబల్లెలో 17, జిల్లెల్ల లో 36 దివ్యంగుల పింఛన్లను తొలగించారని అన్నారు. వీరికి సెప్టెంబర్ 1వ తేదీన పెన్షన్ డబ్బులు ఇవ్వరని పేర్కొన్నారు. ఎవరికైనా ఇంకా అనుమానాలు ఉంటే తిరిగి దరఖాస్తు చేసుకుంటే ముగ్గురు సభ్యులు గల వైద్య బృందం కమిటీ నివేదిక ఇచ్చిన తరువాత పిన్షన్ అందజేస్తారణి అన్నారు.

## గండి అంజన్న ను దర్శించుకున్న బీటెక్ రవి..

వేంపల్లె: ఆగస్టు 16 (ప్రభాత వార్త):

రాయలసీమ లోనే ప్రసిద్ధి చెందిన గండిక్షేత్రంలో 4 వ శ్రావణ శనివారం సందర్భంగా పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి , పులివెందుల జడ్పిటిసి మారెడ్డి లతా రెడ్డి దంపతులు ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వారికి ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి, ఉప ప్రధాన అర్చకులు రాజా స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వారి వెంట పలువురు టీడీపీ నాయకులు మండల కన్వినర్ మునిరెడ్డి వేమకుమార్. తదితరులు ఉన్నారు.

